Follow: @ANNTELUGU

ANN తెలుగు

13-10-2025

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 308 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటు

### చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య

**వైస్ చైర్మన్ గా నారగోని, వర్కింగ్ చైర్మన్ గా జాజుల**

హైదరాబాద్, మహా : తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని వ్యవహరించనున్నారు. బీసీ జేఏసీలో ముఖ్యమైన ఆరుగురితో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ చైర్మన్ గా, రాజారాం యాదవ్ కో చైర్మన్, దాసు సురేశ్ కో చైర్మన్ , గుజ్జ క్రిష్ణమీడియా కోఆర్డినేటర్ గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే.. కేంద్రంపై ప్రభావం పడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఏ అంశం మీద కోర్టు స్టే ఇచ్చిందని కృష్ణయ్య ప్రశ్నించారు. "ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక స్టే ఇవ్వకూడదు. బీసీలకు న్యాయం కోసం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చాం. అన్యాయాన్ని 76 ఏళ్లుగా బీసీలు భరిస్తూ వస్తున్నారు. బీసీలకు అన్యాయంతోపాటు ఇప్పుడు అవమానం జరిగింది. చట్టసభల్లో బిల్లు పెట్టే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దాం" అని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

మంత్రులు-మాటలు



## నాపై కుట్రలు చేస్తున్నారు

- మంత్రి వివేక్ సంచలన కామెంట్స్
- మంత్రి లక్ష్మణ్ ను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఫైర్

02



## నీ కొడుకును ఎంపీగా గెలిపించింది మేం కాదా?

- వివేక్‌పై మంత్రి అడ్లూరి ఫైర్

02



## ఉత్తమ నటిగా అలియా భట్

- 'లాపతా లేడీస్'కి 13 అవార్డులు

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

| బంగారం ధరలు | |
| --- | --- |
| 24 క్యారెట్ | 1,25,080 |
| 22 క్యారెట్ | 1,14,650 |
| సిల్వర్ (కేజీ) | 1,77,000 |



# బీసీ విలన్ బీజేపీ

## ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?

- ప్రధాని దగ్గరికి వెళ్లి ఎందుకు అడగడం లేదు?
- సుప్రీంకోర్టు తలుపు తడుతాం.. మీరు చేస్తున్న కుట్రలకు మేం భయపడం
- మీ చేతిలో ఉన్న బీసీ బిల్లులను ఎందుకు ఆమోదించట్లే
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్
- నేడు ఢిల్లీకి టీపీసీసీ చీఫ్, బీసీ మంత్రులు పొన్నం, వాకిటి

**హైదరాబాద్, మహా:**

బీసీల పాలిట బీజేపీ విలన్ లా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు స్థానిక ఎన్నికలను 50శాతం రిజర్వేషన్లతో నిర్వహించుకోమని చెప్పినప్పటికి మేం ఎన్నికలకు వెళ్లకుండా 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టుకు వెలుతున్నామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను సుప్రీంలో సవాల్ చేస్తామని, ఇందుకోసం సోమవారం తాను, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి ఢిల్లీకి వెలుతున్నామన్నారు.

మిగతా 3లో



## ఎస్సారెస్పీ రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

### తుంగతుర్తికి గోదావరి జలాలు రప్పించిన ఘనత ఆర్డీఆర్ దే...

- కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు
- దామన్నవల్లనే మందుల సామేల్ కు 50 వేల మెజార్టీ
- ఆర్ డీఆర్ సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి

**తుంగతుర్తి, మహా :** రాజకీయాలలోకి వచ్చి ప్రజాసేవ కోసం సొంత ఆస్తులను సైతం ప్రజాసేవ కోసం ధారబోసిన గొప్ప నాయకుడు దివంగత నేత మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై సంతాప సభలో మాట్లాడిన సీఎం రేవంత్ ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సైతం దామోదర్ రెడ్డి పేరు తెలివని వారు లేరన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నాలుగుసార్లు సూర్యాపేట నుండి ఒక సారి గెలుపొంది కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేయడంలో అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడన్నారు.

మిగతా 2లో



## జూబ్లీహిల్స్‌లో ఓటుకు రూ.10 వేలు

- ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది
- కారు కావాలా... బుల్డోజర్ కావాలా
- పూజకు పనికిరాని పువ్వు బీజేపీ
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎట్టి పరిస్థితులలో గెలవాలన్న సంకల్పంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10 వేలు ఇచ్చేందుకు సమాయాత్తమైందని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు.

మిగతా 2లో

| స్టాక్ మార్కెట్ | |
| --- | --- |
| సెన్సెక్స్ ↗ | 82,500.82 |
| నిఫ్టీ ↗ | 25,285.35 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ | ట్రే |
| --- | --- | --- |
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | ₹ 5 | 150 |
| హోల్ సేల్ గుడ్డు ధర | ₹ 5 | 150 |
| రిటైల్ గుడ్డు ధర | ₹ 5.3 | 159 |

**ఈరోజు చికెన్ ధరలు**

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
| --- | --- | --- | --- |
| 1 కేజీ రిటైల్ ధర | 180 | 220 | 230 |
| హోల్ సేల్ ధర | 160 | 200 | 210 |

## నిర్మాణ రంగ వృద్ధి రేటు 11.97 శాతం

### సెప్టెంబర్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లలో 35 శాతం పెరుగుదల

- వ్యవసాయం తర్వాత రియల్ ఎస్టేట్ లోనే ఎక్కువ మందికి ఉపాధి
- రెండు, మూడు నెలల్లో 'ఏఐ' సిటీకి భూమి పూజ.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మహా:** 1202425లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్ మెంట్ కౌన్సిల్(నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో

మిగతా 3లో



## మార్కెట్‌లోకి ఏఐ షూలు

### ధర రూ.10 నుండి 12 వేలు

**హైదరాబాద్, మహా :** మార్కెట్‌లోకి కొత్తగా ఏఐ టెక్నాలజీతో రూపొందిన షూలు కూడా వచ్చేశాయి. ఇవి కేవలం ఫిట్‌నెస్ కోసమే కాదు, మనల్ని సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయి. ఇవి మొబైల్ యాప్‌తో కనెక్ట్ అయ్యి ఉంటాయి.

మిగతా 2లో

## ఫైరింగ్.. లాఠీచార్జి ఏం చేస్తరో చూస్తా

### రాజన్న మొక్కులు భీమన్నకు ఎలా చెల్లిస్తారు?



- పంచెలు కట్టుకొని వచ్చి మరీ ఆలయం తలుపులు తెరుస్తాం
- రెండ్రోజుల టైం ఇస్తున్న.. మార్చుకోకపోతే ఏం చేయాలో అది చేస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో

## తెలంగాణలో మరో ఎయిర్ పోర్ట్

### అంతర్గాం ఎయిర్ పోర్టుకు కన్సల్టెన్సీ నిధులు

**591.24 ఎకరాల్లో ఏర్పాటు**

**సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం రూ. 40.53 కోట్లు విడుదల**



**హైదరాబాద్, మహా :** ప్రాంతీయ విమాన అనుసంధానం పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన సాధ్యాసాధ్యాల

మిగతా 2లో


## రియాల్టీ ముఠా కుంభకోణం బట్టబయలు

**ఈడీ,బ్యాంకు ఆధీనంలో ఉన్న కోట్ల విలువైన భూమి కబ్జా**

ఇద్దరి అరెస్ట్ అండ్ రిమాండ్

పదిమందిపై కేసు

వివరాలు 2లో



## ఢిల్లీకి వరంగల్ మంత్రుల పంచాయతీ




- **పొంగులేటిపై కొండా సురేఖ, సీతక్క ఫిర్యాదు**
- **నిర్ధారించిన టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**
- **పనుల రచ్చపై సీఎం అసంతృప్తి**
- **నేను ఎవరిమీద ఫిర్యాదు చేయలేదు- సీతక్క ట్విస్ట్**

**హైదరాబాద్, మహా :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రుల మధ్య నెలకొన్న పంచాయితీ తాజాగా కీలక మలుపు తిరిగింది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై పీసీసీకి మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ ఆదివారం నాడు హైదరాబాద్‌లో స్పందించారు. మంత్రి పొంగులేటిపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ ఇంటి సమస్యలను తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేలు కొండా సురేఖ, సీతక్క రేవంత్ రెడ్డి కేబినెట్ లో కీలక శాఖల మంత్రులుగా ఉన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం అదే కేబినెట్ లో అత్యంత కీలక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. మేడారం జాతరకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా పనుల టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ టెండర్లలో అధిక శాతం పనుల టెండర్లను పొంగులేటి తన వర్గానికి ఇప్పించుకున్నట్లు తెలుస్తోంది. అదీకాక ఇప్పటికే మంత్రి కొండా సురేఖ దంపతులకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలకు మధ్య దూరం భారీగా పెరిగింది. అలాంటి వేళ.. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రితో సైతం విభేదాలు రావడంతో.. ఈ పంచాయితీ కాస్తా ఢిల్లీకి చేరినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నేతలు సీఎంతో మాట్లాడడంతో దీనిపై నివేదిక ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మేడారం జాతర పనుల విషయంలో రచ్చ జరగడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు పొంగులేటితో కొండా సురేఖకు మాత్రమే విభేదాలు బహిరంగం కాగా .. ఇపుడు ఆ జాబితాలో సీతక్క సైతం చేరడం గమనార్హం. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై విధంగా స్పందించారు. అయితే, తానెవ్వరి మీదా ఫిర్యాదు చేయలేదంటూ మంత్రి సీతక్క ట్విస్ట్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో తాను సాధించిన పనుల విషయంలో ఇద్దరు మంత్రులు కలహించుకోవడమేంటని సీతక్క ఫైర్ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## రియాల్టీ ముఠా కుంభకోణం బట్టబయలు

### ఈడీ, బ్యాంకు ఆధీనంలో ఉన్న కోట్ల విలువైన భూమి కబ్జా

### ఇద్దరి అరెస్ట్ అండ్ రిమాండ్ .. పదిమందిపై కేసు

**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ పట్టణంలో మరో భూకుంభకోణం వెలుగు చూసింది. ఎస్పీ అఖిల్ మహజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు భూ మాఫియా పై ఉక్కుపాదం మోపి కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. తాజాగా ఆదివారం మరో భూకుంభకోణంలో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరించిన ప్రకారం .. అక్టోబర్ 10 న ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కోర్ట్ ఆఫీసర్ దుమ్మటి సూర్య రామకృష్ణ సాయిబాబా ఫిర్యాదు ప్రకారం మనోజ్ కుమార్ అగర్వాల్ అనే వ్యక్తి సర్వే నెంబర్ 65/బి , 65/4 లోని 2.09 ఎకరాల భూమిని జిఎస్ ఆయిల్ మిల్స్ పేరుతో ఎస్బిఐ బ్యాంకు లో తనఖా పెట్టి రుణం తీసుకున్నారు. 2012 లో మనోజ్ అగర్వాల్ సర్వే నెంబర్ 65/4/1 పేరుతో 2.10 గుంటల భూమిని నలుగురు వ్యక్తులకు విక్రయించారు. ఇదే భూమిని 2013లో ఆయన డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారు. మొదటగా జిపిఏ ద్వారా 2013 లో పూనమ్ వ్యాస్ కు, అనంతరం 2014 లో పూనం వ్యాస్ సేల్ డీడ్ ద్వారా అనుపం వ్యాస్ కు అమ్మారు. 2023లో అనుపమ వ్యాస్ ,పూనం వ్యాస్ వద్ద నుండి రమేష్ శర్మ , అతని మనుషులు, భూ మాఫియా కుమ్మక్కై ఈ ల్యాండ్ కు తహసిల్దార్ ఆఫీసు నందు రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఎలాగైనా ఆక్రమించాలనే ఉద్దేశంతో సర్వే అధికారుల ద్వారా 2.10 ఎకరాలు సప్లమెంటరీ సేత్వార్ తీసుకొని గత నవంబర్ 18న నిందితులు తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేసారు. దీనికి ముందు 2022 లో జరిగిన ఆర్థిక నేరాల కారణంగా మనోజ్ కుమార్ అగర్వాల్ తనఖా పెట్టిన భూమిని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకుని, దానికి రిటైర్డ్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో కాపలా సెక్యూరిటీని నియమించారు. గత నవంబర్ 18 వ తారీఖున రమేష్ శర్మ కుమారుడు రాకేష్ శర్మ, మామ్ల సెట్ , హితేంద్రనాథ్, యతేంద్రనాథ్ మరికొందరు కలిసి ఆ స్థలంలో అక్రమంగా ప్రవేశించి జెసిబి లతో టిప్పర్లతో భూమిని చదును చేస్తూ ఉండగా సెక్యూరిటీ అధికారి రాములు అడ్డుకున్నారు. ఇది ఈడి ఆధీనంలో ఉందని, దీనికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.



అతడిని బెదిరించి వెళ్లగొట్టారు.ఇందులో రమేష్ శర్మ ,మామ్లా సెట్ ఇతర మనుషులు చేసిన మోసం ఒకే సర్వే నంబర్ లో 65/బు/1 పేరుతో సప్లిమెంటరీ సేత్వార్ ను సర్వే అధికారి ద్వారా సృష్టించి 2.10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం .ఆ భూమి ఈడి ఆధీనంలో ఉన్న భూమి గా తెలుపుతూ ఇదివరకే పొజిషన్లో ఉన్నవారిని వెల్లగొట్టి కబ్జా చేయడం. కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ గారు విచారణ జరిపి రమేష్ శర్మ రిజిస్ట్రేషన్ ను , సప్లిమెంటరీ సేత్వార్ లను రద్దు చేయాలని ఈ నెలలో ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇచ్చిన రద్దు ఆదేశాలను జతచేస్తూ ఫిర్యాదుదారుడు రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పైన పేర్కొనబడిన పదిమందిపై కేసు నమోదు చేసి, ఏ1, రమేష్ శర్మ ,ఏ2 ఇబ్రహీం మహమ్మద్ ఉరఫ్ మామ్లు సేట్ లను అరెస్టు చేసి ఆదివారం 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించారు. యతేంద్రనాథ్, హితేంద్రనాథ్, రాకేష్ శర్మ ,మనోజ్ కుమార్ అగర్వాల్,పూనం వ్యాస్, అనుపమ వ్యాస్, శివాజీ, సర్వేయర్. మొత్తం పదిమంది పై కేసు నమోదు చేసారు. నకిలీ పత్రాలు సృష్టించి, అధికారులతో కుమ్మక్కై సప్లిమెంటరీ సేత్వార్ల ద్వారా భూములను కాజేసే భూ మాఫియా ముఠాలపై జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలతో వ్యవహరిస్తున్నామని తెలిపారు.భూ అక్రమాలకు పాల్పడినా, పాల్పడేవారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు,ప్రజలు భూ అక్రమార్కుల పట్ల నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కేసు నందు దర్యాప్తు కొనసాగుతుందని సప్లిమెంటరీ సేత్వార్ ను ఇచ్చి భూ మాఫియా దారులకు సహకరించిన వారిపై దర్యాప్తు కొనసాగుతుందని ఇతర శాఖల అధికారుల పాత్ర పై దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీ కొడుకును ఎంపీగా గెలిపించింది మేం కాదా?

### వివేక్‌పై మంత్రి అడ్లూరి ఫైర్

**హైదరాబాద్, మహా :** కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారు.. చేయిస్తున్నారు అని మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. ఆదివారం సాయంత్రం ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడుతూ.. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరమీదకు తెస్తున్నారు.. ఇక నేను ఏం మాట్లాడను.. వివేక్ అంశాన్ని అధిష్టానం చూసుకుంటుంది. వివేక్ వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా.. వివేక్ కొడుకును ఎంపీగా గెలిపించింది ఎవరో ఆయనకు కూడా తెలుసు.. ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధం' అని వివేక్‌కు అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.



## ఉత్తమ నటిగా అలియా భట్..

### లాపతా లేడీస్ కి 13 అవార్డులు

**మహా :** జిగ్రా' సినిమాకిగానూ ఈ ఏడాది ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటి అవార్డు అలియా భట్ అందుకున్నారు. ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని అభిషేక్ బచ్చన్ (ఐ వాంట్ టు టాక్), కార్తీక్ ఆర్యన్ (చందు: ఛాంపియన్) స్వీకరించారు. బెస్ట్ మూవీ, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే.. ఇలా అత్యధికంగా 13 విభాగాల్లో 'లాపతా లేడీస్' అవార్డులు దక్కించుకుంది. 70వ ఫిల్మ్‌ఫేర్ వేడుక అహ్మదాబాద్‌లో శనివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. షారుక్‌ఖాన్, కరణ్ జోహార్, మనీష్ పాల్ హోస్ట్‌లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కృతిసనన్, కాజోల్ తదితరులు డ్యాన్స్‌తో అలరించారు.

**నటి సాయిపల్లవికి కలైమామణి పురస్కారం**

బెస్ట్ యాక్టర్ మేల్ (క్రిటిక్స్ ఛాయిస్):
రాజ్‌కుమార్ రావ్ (శ్రీకాంత్ మూవీ)
బెస్ట్ యాక్టర్ ఫిమేల్ (క్రిటిక్స్):
ప్రతిభ (లాపతా లేడీస్)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ మేల్:
రవి కిషన్ (లాపతా లేడీస్)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ ఫిమేల్:
ఛాయా కదమ్ (లాపతా లేడీస్)
బెస్ట్ ఫిల్మ్ (క్రిటిక్స్):
ఐ వాంట్ టు టాక్ (సూజిత్ సర్కార్)
బెస్ట్ డెబ్యూ యాక్టర్ ఫిమేల్:
నితాన్షీ గోయెల్ (లాపతా లేడీస్)
బెస్ట్ డెబ్యూ యాక్టర్ మేల్: లక్ష్య (కిల్)

## ఎస్సారెస్పీ రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

### తుంగతుర్తికి గోదావరి జలాలు రప్పించిన ఘనత ఆర్డీఆర్ దే...

### కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు

### దామన్నవల్లనే మందుల సామేల్ కు 50 వేల మెజార్టీ

### ఆర్ డీఆర్ సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్లగొండ జి ల్లా ప్రాంత ప్రజలను కాపాడడానికి గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి తీసుకు వచ్చిన గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఖమ్మం జిల్లా ఇటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సైతం అ త్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని అన్నారు. దివంగత నేత దామోదర్ రెడ్డి సోదరుడు రామిరెడ్డి వెంకటరెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన వ్యక్తి అని, ఇద్దరు సోదరు లు జోడెద్ల మాదిరిగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారన్నారు. తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలు అభివృద్ధి చెందాయంటే అది దామోదర్ రెడ్డి కృషివల్లనే అని అన్నారు. దామోదర్ రెడ్డి వేసిన కాంగ్రెస్ పార్టీ బీజాలు అత్యంత పటిష్టంగా ఉండడం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని మందుల సామేల్ 50 వేల మెజారిటీతో గెలు పొందాడని ఆ ఘనత దామోదర్ రెడ్డిదేనని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన కాం గ్రెస్ పార్టీని గెలిపించడానికి దామోదర్ రెడ్డి ముందుండేవారిని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని అభివర్ణించారు. దామోదర్ రెడ్డి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో తీర్చలేనిది అని కమిట్మెంట్ తో కూడిన గొప్ప నాయకుడు కాంగ్రెస్ సిద్ధాంతాన్ని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. దామోదర్ రెడ్డి మృతి పట్ల ఏఐసీసీ అగ్ర నాయకు లు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే ,రాహుల్ గాంధీలు,



ప్రత్యేకంగా సంతాపం తెలిపారన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి రాజకీయంగా అన్ని విధాల అటు ఏఐసీసీ ఇటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందన్నారు. అలాగే ఎన్నో ఉద్యమాలు చేసి తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగీరథులు దామోదర్ రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు నామకరణం చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రక టించారు .దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీని యర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జానారెడ్డి, వి.హనుమంత రావు, దివంగత నేత దామోదర్ రెడ్డి తనయుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్‌లో ఓటుకు రూ.10 వేలు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో బుద్ధి చెబితేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తదన్నారు. రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని, ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ .10వేలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉందన్నారు. బీజేపీ రాష్ట్రానికి పనికిరాని పార్టీ అని, పూజకు పనికిరాని పువ్వు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్లేనని అన్నారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి గాడిన పడాలంటే కేసీఆర్ తిరిగి రావాలని, అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయన్నారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఒక్క ఇల్లు కట్టలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు, కానీ రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పుల్ని మాత్రం చేసిందని అన్నారు. గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి, హైదరాబాద్‌లో ఇళ్లు కూలగొడుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని అన్నారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ళ ఇండ్లపైకి బుల్డోజర్లను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ రెడ్డికి అన్నీ తెలుసని, అయినా మోసం చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని కూడా తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీసీలను పావులుగా మవాడుకుని వదిలేయాలన్న కాంగ్రెస్ పార్టీ ప్లాన్ అట్టర్ ఫ్లాఫ్ అయిందన్నారు.

## ఫైరింగ్ ..లాఠీచార్జి ఏం చేస్తరో చూస్తా

**వేములవాడ, మహా:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రభుత్వం అనేక డెవలప్‌మెంట్ పనులను చేపట్టింది. ఈ క్రమంలో ముఖ్యంగా గర్భగుడి పరిసర ప్రాంతంలో ప్రస్తుతం పనులను చేపట్టింది. దీనిలో భాగంగా ఆలయాన్ని కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అదే విధంగా పూజలు, అభిషేకాలు, ఇతర అన్ని రకాల కైంకర్యాలు మాత్రం యథావిధిగా జరుగుతాయన్నారు. భక్తులు మాత్రం కోడె మొక్కులు, చండీ యాగం, ఇతర అన్ని రకాల పూజలు భీమేశ్వర ఆలయం వద్ద నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. అధికారులు చేసిన ప్రకటన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భీమన్న ఆలయంలో రాజన్న మొక్కులు చెల్లించుకునేందుకు ఏర్పాట్లు చేయడంపై బండి సంజయ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజన్న మొక్కులు భీమన్నకు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఆలయం మూసివేసే పంచెలు కట్టుకుని వచ్చి మరీ ఆలయం తలుపులు తెరుస్తామన్నారు. ఫైరింగ్ చేస్తారో లాఠీచార్జి చేస్తారో చూద్దామని చెప్పారు. ప్రభుత్వానికి రెండు రోజుల సమయం ఇస్తున్నామని ఆలోపు ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోకపోతే ఏం చేయాలో అది చేస్తామన్నారు.


**ఇది పేరు ప్రతిష్టల కోసం జరుగుతోంది..**

బీజేపీ కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన బండి సంజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి మేం భక్తులకు అండగా నిలుస్తామన్నారు. కోడె మొక్కులు అంటేనే రాజన్నకు చెల్లిస్తామని బండి సంజయ్ అన్నారు. ఆలయాల మూసివేత కావాలనే చేస్తున్నారని మనమంతా అలర్ట్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమ్మతి లేకుండా ఆలయం మూసివేస్తే అందరం కలిసి రోడ్డెక్కాల్సిందేనన్నారు. ప్రజల సెంటిమెంట్‌ను విస్మరిస్తే సహించేది లేదన్నారు. కొందరు ఏడాది పాటు ఆలయం మూసివేస్తారని చెబుతుంటే మరికొందరు ఆర్నెళ్లు మూసివేస్తారని చెబుతున్నారని మండిపడ్డారు. ఆలయ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాం. కానీ ఇది పేరు ప్రతిష్టల కోసం జరుగుతోందని ఆరోపించారు. ఎన్నో ఏళ్ల నుంచి కొడె మొక్కులు రాజన్న ఆలయంలో చెల్లించుకొవడం సంప్రదాయమన్నారు. ఆలయం డెవలప్ మెంట్‌కు తాము అడ్డుకొవట్లేదని, కానీ అనాలోచిత ఇష్టమున్నట్లు తీసుకుంటున్న ప్రభుత్వం నిర్ణయంకు మాత్రం వ్యతిరేకమన్నారు.

## నాపై కుట్రలు చేస్తున్నారు

- **మంత్రి వివేక్ సంచలన కామెంట్స్**
- **మంచ్రి లక్ష్మణ్ ను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఫైర్**

**నిజామాబాద్, మహా :** కష్టపడి పనిచేస్తున్నా తనపై కుట్రల చేస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ లో జరిగిన మాలల ఐక్య వేదికలో మంత్రి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థంకావడం లేదన్నారు. మంత్రి లక్ష్మణ్ వస్తే తాను



వెళ్లిపోతున్నాననడం పచ్చి అబద్ధమని చెప్పారు. తనది మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ విమర్శిస్తున్నారని, రాజకీయాల్లో లక్ష్మణ్‌ను ప్రోత్సహించింది కాకానే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మంత్రి వివేక్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచిపేరు వస్తుందని విమర్శలు చేసున్నారా అని వివేక్ ప్రశ్నించారు. తనకు మంత్రి పదవిపై మోజు లేదని, తన మీద ఎందుకు ఇంత ఈర్ష్య తాను అందరితో కలిసి కట్టుగా ఉంటానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం, విమర్శలను పట్టించుకోను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. మంత్రి వివేక్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి.



## మార్కెట్‌లోకి ఏఐ షూలు

### ధర రూ.10 నుండి 12 వేలు

(మొదటిపేజీ తరువాయి)

పాదాలను కదిలించే తీరును అనుసరించి, అవసరమైన మేరకు సాయం చేస్తాయి. ఆహ్లాదాన్ని కూడా కలిగిస్తాయి. ఈ బూట్లు ఓ వ్యక్తి నడిచే లేదా పరుగెత్తే దూరాన్ని సెన్సర్ల సాయంతో గుర్తిస్తాయి. ఎంత సమయం శారీరక శ్రమ చేశారు? ఎన్ని క్యాలరీలు బర్న్ అయ్యాయనే విషయాన్ని తెలియజేస్తాయి. ఈ మధ్య జనాలకు ఆరోగ్యంపై అవగాహన ఎక్కువై జిమ్, పార్కుల్లో శారీరక శ్రమ చేస్తున్నారు. లేదంటే యోగా సెంటర్లకు వెళ్తున్నారు. దీంతో స్పోర్ట్ షూకు పెద్ద స్థాయిలో డిమాండ్ ఏర్పడింది. ఖర్చుకు వెనకాడకుండా కంఫర్ట్, డ్యూరబిలిటీకి ప్రాధాన్యం ఇస్తూ నేషనల్, ఇంటర్‌నేషనల్ బ్రాండ్ షూ కొంటున్నారు. ఈ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని అజంతా కంపెనీ మరింత కొత్తదనంతో ఏఐ షూను తయారు చేసి మార్కెట్‌లోకి తీసుకువచ్చింది.

**ఒకసారి ఛార్జింగ్ చేస్తే మూడురోజులు**

ఏఐ షూలను ఒక సారి ఛార్జింగ్ చేస్తే దాదాపు రెండు, మూడు రోజుల వరకు వస్తుంది. వీటి ఖరీదు రూ.10 నుంచి 12 వేల వరకు ఉందని, ఫోన్‌లోని ఇంపాక్ట్ యాప్ ద్వారా వీటిని నియంత్రించవచ్చని, త్వరలో ఇంకొన్ని సాంకేతికతలు ఇందులో జత చేస్తామని అజంతా కంపెనీకి చెందిన మేనేజింగ్ డైరెక్టర్ సంగిక్ బానిక్ తెలిపారు.


## తెలంగాణలో మరో ఎయిర్ పోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

అధ్యయనం కోసం రూ. 40.53 లక్షల నిధులు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కు మంజూరు చేసింది. ఇప్పటికే వరంగల్‌లోని మమ్నూరు, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల నిర్మాణ ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. తెలంగాణలో ప్రాంతీయ వైమానిక అనుసంధానం పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం వద్ద ప్రతిపాదిత ప్రాంతీయ విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద నిర్మించాలని ప్రతిపాదించిన ప్రాంతీయ విమానాశ్రయం ప్రాజెక్టుకు సంబంధించి సాధ్యాసాధ్యాల నివేదిక తయారీ కోసం రూ.40.53 లక్షలు కన్సల్టెన్సీ ఫీజుగా మంజూరు చేస్తూ రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ప్రాజెక్టును మొదట్లో బసంత్‌నగర్‌లో నిర్మించాలని యోచించినా.. అక్కడ గుర్తించిన స్థలంపై చేసిన సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక అనుకూలంగా రాలేదు. దీంతో ప్రత్యామ్నాయంగా అంతర్గాంలో 591.24 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ప్రస్తుతం ఈ కొత్త స్థలంపై సమగ్రమైన నివేదికను సిద్ధం చేసే బాధ్యతలను ఏఏఐ కన్సల్టెన్సీకి అప్పగించారు.

**రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇతర విమానాశ్రయాలు**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పారిశ్రామిక, పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి కోసం ప్రధాన నగరాలకు వైమానిక అనుసంధానాన్ని పెంచడానికి బహుళ విమానాశ్రయాల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది. చారిత్రక వరంగల్ నగరానికి సమీపంలో ఉన్న మమ్నూరు వద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన చర్యలు ఇప్పటికే ముమ్మరమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఐటీ కారిడార్ వంటి ముఖ్య ప్రాజెక్టులు ఉన్నందున, వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ప్రాంతీయ అభివృద్ధికి కీలకం కానుంది. రాష్ట్రానికి ఉత్తర భాగంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రతిపాదనలు ఊపందుకున్నాయి. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం వలన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు చెందిన ప్రజలకు, వ్యాపారాలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుంది. రాష్ట్ర ముఖ్య పట్టణాలలో విమానాశ్రయాలను నిర్మించడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు.. ప్రాంతీయ అసమానతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రాంతీయ విమానయాన కేంద్రాలు వ్యాపార విస్తరణకు, పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయి. అంతర్గాంలో విమానాశ్రయం ఏర్పాటైతే.. ఇది ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చడంతో పాటు..సింగరేణి, ఇతర పరిశ్రమల అవసరాలను తీర్చనుంది.



# బీసీ విలన్ బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)



సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో పోరాటం చేయబోతున్నామన్నారు. సుప్రీంకోర్టులో ట్రిపుల్ టెస్టు అనుగుణంగా మేం మా వాదన వినిపిస్తామన్నారు. బిల్లులు గవర్నర్, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, బీజేపీ ఎందుకు ప్రధాని మోదీని దీనిపై అడగడం లేదని ప్రశ్నించారు. బీసీ ప్రజలకు నోటికాడి ముద్దను కాలదన్నడంలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన మద్దతుకు మేం సంఘీభావం చెబుతామన్నారు. బీసీల బంద్‌కు బీజేపీ మద్దతు హాస్యాస్పదమన్నారు. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడింది బీజేపీ పార్టీనేనన్నారు.

**ఎక్కడైనా మేం చర్చకు సిద్ధం..**

తమ చేతిలో ఉన్న బీసీ బిల్లులను అమోదించకుండా బీజేపీ ఇప్పటికే ప్రజాకోర్టులో దోషిగా ఉన్నారని.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో 80 శాతం అమలు చేశామని.. ఆరు గ్యారంటీల అమలులో, అభివృద్ధి సంక్షేమంలో ఎక్కడైనా మేం చర్చకు సిద్ధమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. ఏడున్నర లక్షల కోట్ల అప్పులు మా నెత్తిన వేసిపోయినా.. ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 14నుంచి ఆ నియోజకవర్గంలో బస్తీబాట చేపట్టనున్నామని తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క వర్సెస్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య వివాదం మా కుటుంబ సమస్య అని.. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి, నేను కూర్చుని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. మంత్రుల వివాదంపై అడిగిన ప్రశ్నపై స్పందించారు. మంత్రుల మధ్య తలెత్తింది పెద్ద సమస్య కాదు అన్నారు. కేవలం సమాచార లోపం వల్ల ఏర్పడిన సమస్య మాత్రమేనన్నారు. కొండా సురేఖపొంగులేటిల వివాదంపై కొండా సురేఖ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేసింది వాస్తవమేనన్నారు. పార్టీలో ఎవరైనా పార్టీ జాతీయ అధ్యక్షుడికి ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు.

# నిర్మాణ రంగ వృద్ధి రేటు 11.97 శాతం

## సెప్టెంబర్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లలో 35 శాతం పెరుగుదల

### వ్యవసాయం తర్వాత రియల్ ఎస్టేట్ లోనే ఎక్కువ మందికి ఉపాధి

### రెండు, మూడు నెలల్లో 'ఏఐ' సిటీకి భూమి పూజ.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

(మొదటిపేజీ తరువాయి)



హైటెక్స్ లో నిర్వహిస్తున్న '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. 'హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు... రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 'ఈ సెప్టెంబర్‌లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం' అని చెప్పారు. 'భారత్ లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే... అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా... చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని అభిప్రాయపడ్డారు. 'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ - 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉంటే..

# రిజర్వేషన్ల విషయంలో ఏం చేయగలరు?

- మహారాష్ట్రలో మా ప్రభుత్వమే ఉన్నా ఏం చేయలేకపోయాం
- సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఎవరూ ఏం చేయలేరు?
- మీడియాతో ఇష్టాగోష్టిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. '' కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఉన్నంత మాత్రాన రిజర్వేషన్ల విషయంలో ఏం చేయగలడు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా రాష్ట్రపతి కూడా ఏం చేయలేరు. మహారాష్ట్రలో మా ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఏం చేయలేకపోయాం. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా అక్కడ.. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టులో.. రిజర్వేషన్లకు 50శాతం క్యాప్ పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50శాతం క్యాప్‌నకు వ్యతిరేకంగా వాదనలు వినిపించడంలో విఫలమైంది. ఇప్పుడు హైకోర్టులో వాదనలు వినిపించడంలో విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తాం. బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీ పూర్తి మద్దతు ఉంటుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం 3 పేర్లను జాతీయ పార్టీకి పంపించాం. పార్లమెంటరీ బోర్డు మీటింగ్ తర్వాత అభ్యర్థి ప్రకటన ఉటుంది'' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో ఉద్రిక్తత

**హైదరాబాద్, మహా :** నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రి వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాలేయ మార్పిడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. భారీగా డబ్బులు వసూలు చేసి, చివరికి ప్రాణాలు తీశారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్‌కు చెందిన మురళీధర్ (40) కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం 45 రోజుల క్రితం ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. కాలేయ మార్పిడి అవసరమని వైద్యులు చెప్పడంతో, అవయవదానం కోసం జీవన్‌దాన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, మురళీధర్ వయసు 40 ఏళ్లు కాగా, ఆసుపత్రి సిబ్బంది పొరపాటున 60 ఏళ్లుగా నమోదు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ తప్పిదం వల్ల అవయవదాతలు ఎవరూ ముందుకు రాలేదని, దీంతో చివరికి అతని భార్యే కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకొచ్చారని వారు తెలిపారు. ఈ 45 రోజుల చికిత్స కోసం తాము సుమారు రూ.85 లక్షలు చెల్లించామని, ఉన్న ఒక్క ఇంటిని అమ్మి డబ్బు కట్టామని మృతుడి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, శనివారం మరో రూ.14 లక్షలు చెల్లించిన తర్వాతే మురళీధర్ మృతి చెందినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. డబ్బు కట్టించుకున్న తర్వాత మరణవార్త చెప్పడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం, జీవన్‌దాన్‌లో తప్పుడు సమాచారం నమోదు చేయడం వల్లే మురళీధర్ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఆసుపత్రి వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం

## డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ప్రారంభం కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, మహా :** ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్టణాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. నిజాయతీగా చెప్పాలంటే.. 1990 లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్ ను నిర్మించారు. దీనివల్ల అనేక సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పైనే పట్టింది. విశాఖకు పదేళ్లకు మించి పట్టదు. అది మా కమిట్‌మెంట్. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న శ్రమను ప్రజలు గుర్తించాలన్నారు. రాజు గారిని మొదటిసారిగా 2017లో కాలిఫోర్నియాలో కలిశాను. ఆ సమయంలోనే మొదలైంది ఈ ప్రయాణం. ఆయనను విశాఖ, ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చేందుకు నాకు 8 ఏళ్ల సమయం పట్టింది. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు కూడా అర్థం చేసుకున్నారన్నారు.

**ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం**

ఈ పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదని, మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉందని, గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని, ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానమని పేర్కొన్నారు. విశాఖపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని, 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారన్నారు విశాఖ ప్రజలు ధైర్యవంతులు 2014 సమయంలో హుద్ హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది. అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబుకు ఎంతో మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా నష్టాన్ని స్వయంగా చూశారు. ఇంత విధ్వంసం తర్వాత కూడా ప్రజలు చిరునవ్వుతో చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. అది విశాఖ ప్రజల స్ఫూర్తి అని ప్రశంసించారని పేర్కొన్నారు.

**దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి**

గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం కంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కు వచ్చాయని లోకేష్ తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోందని, దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. టీసీఎస్ కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది విమర్శించారని, కోర్టుకు కూడా వెళ్లారన్నారు. నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఆ పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. ఆ నిర్ణయం వల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్వా, గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి. ఒక విధాన నిర్ణయం ఎన్నో మార్పులకు కారణమైంది. విశాఖకు ఇది ఎంతో కీలక సమయం. ఇది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు.. డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోందన్నారు. ఏపీ ఆర్థిక అజెండాకు ప్రధాని నరేంద్ర మోదీ సహకరిస్తున్నారని, కేంద్రం చేపట్టే ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. విశాఖలో 3 లక్షల మంది యోగాంధ్ర నిర్వహించి గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించామని ఇది చూసి ప్రధాని ఆశ్చర్యపోయారన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగామని, కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ.11వేల కోట్ల సాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించిందని, మూడు ఫర్నేస్ లు ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. వంద శాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్ ను లాభదాయకంగా మారేలా చేస్తామని, నిధులు అడగాల్సిన అవసరం రాకూడదన్నారు. ఇదే మా లక్ష్యం. రూ. 14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించడమే కాదు.. అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. భారత్ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుందన్నారు. రైల్వే జోన్ సాధించాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ తరహాలో ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ఏర్పాటు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, మహా :** ఆయుర్వేద ఇనిస్టిట్యూట్ ఏర్పాటులో కేంద్రం వెనుకంజ వేస్తోందని, దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తోందంటూ మీడియాలో వస్తున్న కథనాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఇలాంటి సమాచారం లీకులిస్తూ కేంద్రంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలూ, ప్రాంతాలూ సమానమేనని స్పష్టం చేశారు. ఎయిమ్స్ తరహాలో తెలంగాణలోనూ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదను స్థాపించాలని కోరుతూ ఇప్పటికే తాను కేంద్రానికి లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సైతం సానుకూలంగా ఉందని, త్వరలోనే మంజూరయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు సైతం సమాచారమిచ్చినట్లు పేర్కొన్నారు. ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ కు రాసిన లేఖను ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేశారు. అదే విధంగా కరీంనగర్ లో అత్యాధిక ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ దామోదర రాజనర్సింహకు తాను 4 నెలల క్రితమే (మే 27, 2025) లేఖ రాశానని, కానీ ఇప్పటి వరకు దీనిపై నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్ర మంత్రి పేషీలోనే పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. దామోదర రాజనర్సింహకు రాసిన లేఖను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. తెలంగాణలో సాంప్రదాయ ఆయుష్ వైద్యసేవలు, విద్యా అవకాశాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## పెరిక కులాభివృద్ధికి

# 50 కోట్లు

- వికలాంగుల సంస్థ అధ్యక్షుడు వీరయ్య ప్రకటన
- రాష్ట్ర పెరిక సంఘం నూతన అధ్యక్షుడిగా గటిక విజయ్ కుమార్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలో పెరిక కులస్థుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి 50 కోట్ల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. పెరికకుల కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు పెరిక కార్పొరేషన్కు త్వరలోనే నూతన అధ్యక్షుడు నియామకం జరుగుతుందని చెప్పారు. పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి ఆదివారం ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ గటిక విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే లు శ్రీరామ్ భద్రయ్య, బండి పుల్లయ్య, రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షులు మద్దా లింగయ్య, దాసరి మల్లేశం, శ్రీరామ్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు. బీసీ ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సమావేశం కోరింది. బీసీ కులాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ షురూ

### షేక్ పేట తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ వో కార్యాలయం ఏర్పాటు

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. ఎన్నికల సంఘం నేడు ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. దీంతో సోమవారం నుంచి 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 22 న నామినేషన్లు పరిశీలన కాగా.. 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నారు. నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం చేసిన జిల్లా ఎన్నికల సంఘం. షేక్ పేట్ తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరాం రిటర్నింగ్ అధికారిగా నామినేషన్లు స్వీకరించనున్నారు. వచ్చేనెల 11 ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నది. పోలింగ్ అనంతరం 14వ తేదీన ఓట్ల కౌంటింగ్ చేయనున్నారు. ఉపఎన్నిక నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ప్రకటించగా, బీఆర్ఎస్ దివంగత ఎమ్మెల్యే మాగంటిగోపీనాథ్ భార్య సునిత పేరును ప్రకటించాయి. నేడో రేపో బీజేపీ బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కోలాహలం నెలకొంది.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్

**వరంగల్ మహా;** ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఆదివారం రంగసాయిపేట లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రమ్య, సి. ఓ. ఏలుగు సుజాత, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా నాగార్జున సాగర్ జలాశయం




**8 గేట్లు 5 అడుగులు ఎత్తిన అధికారులు**

**నల్లగొండ, మహా :** నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఈ క్రమంలో సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. దీంతో సాగర్ 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 1.16 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇక సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 7,353 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,048 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 64 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి, ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 312.04 టీఎంసీలుగా ఉంది.



# ఈ మనిషి అర్థం కాడు



ఎక్కడ చూసినా చిత్రమైన గారడి...
ఇదో విచిత్రమైన పేరడి...
ఎవరికీ అర్థం కాని తమాషా...
అందరిలో నిండుకున్న మహా ఆశ!!...

లేనిపోని మాటలు చెప్పి
తప్పుడుదారులు చూపిస్తున్నారు...
ఇది వ్యసనమో లేక వ్యామోహమో తెలువదు...
ఏదిచేసినా కొత్తరూపంతోనే...
వింత జిమ్మిక్కులతోనే!!...

లోపల అందమైన ఊహల వేదిక...
లోలోపల రహస్య సమావేశం...
ఎదిగినకొద్దీ ఇంకా ఎదగాలనే కోరిక!!...

కొందరు మెదళ్లకు మాటలతో
మత్తును నింపి సొత్తునంతా స్వాహా చేస్తారు...
కల్పించుకున్న కొత్తవ్యూహం
మరో కొత్తలోకానికి దారిచూపుతోంది...
అస్తవ్యస్తంగా మానవత్వాన్ని మార్చి..
అంధకారంలోకి నెట్టేస్తోన్నారు!!...

బరితెగించి దానవులుగా మారుతున్నారు...
ఈవ్యవస్థలో నిజమైన
మనుషులుగాని స్నేహ హస్తాలు కానీ లేవు...
ప్రేమ...ఆప్యాయతలు అసలే లేవు!!...

తన కండల కొండలలో...అంతా అమానుష్యమే...
మోసంతో నిండిన ఎముకల వాసాలు!!..

స్వార్థంతో నిండిన.. వెన్నుముక నిట్టాడు!!...
మానవీయతను దిగజార్చే...రక్తపు ప్రవాహం!!..
ఇదే కొందరిలో సహజంగా
అమరిన అవయవాల గూడు

ఆశతో ఆలోసించే మనసు...
దోచుకోవాలనే దొంగబుద్ధి గల గుండె..
న్యాయాన్ని నెట్టేసిన చేతులు...
అన్యాయం వైపు అడుగులు వేసే కాళ్ళు...
ఇప్పుడు పుట్టి నడుస్తోన్నా...
మనిషిలో గూడుకట్టుకున్న ...
శరీరంలోని అస్తికల స్వరూపం!!...

ఇప్పుడు ఒక్కొక్కరు ఒక్కొక్క
లోకం నిర్మించుకుంటున్నారు...
ఓ విచిత్ర సాంఘిక శక్తులుగా మారి
జనం గుండెలో దడ పుట్టిస్తున్నారు...
ఓ విప్లవాత్మక మార్పు...అర్థంకాని అగాధపు లోతు...
ఓ నిశ్శబ్ద తిరుగుబాటు...
మనిషి తనకుతాను తెలుసుకొనే వరకు
తప్పని ఆరాటం...ఈ పోరాటం!!

**- అంబటి నారాయణ, 98493 26801**

**కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదానసభ అక్టోబర్ 19 ఆదివారం సాయంత్రం 5 గం.లకు గుంటూరు యూటీఎఫ్ హాల్‌లో జరుగుతుంది.**

కోయి కోటేశ్వర రావు(సాహిత్యం),
ఆలా వెంకటేశ్వర్లు (సామాజిక రంగం)లు పురస్కారాలు స్వీకరిస్తారు.

కె.ఎస్.లక్ష్మణ రావు అధ్యక్షత వహించే ఈ సభలో
జి.లక్ష్మీ నరసయ్య, పి.వి. రమేష్ ప్రధాన వక్తలుగా పాల్గొంటారు.

లోక్ సభ యంపి. లావు శ్రీకృష్ణ దేవరాయలు,
నక్కా ఆనంద బాబు, డొక్కా మాణిక్యవరప్రసాద్, జంగా కృష్ణ మూర్తి
తదితరులు అతిథులుగా పాల్గొంటారు.
బి విల్సన్ సభను నిర్వహిస్తారు.

- డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ - జాషువ-పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ గుంటూరు

**2025 సాహిత్యంలో నోబెల్ పురస్కార గ్రహీత**

## నిరాశపై సుదీర్ఘ నిరసన వాక్యం

# క్రస్నాహోర్కై రచన

సామాజిక సంక్లిష్టత , వర్తమానంలో చోటు చేసుకుంటున్న మానవ పరిణామ మార్పులను ఏ సమాజపు కవైనా, కథకుడైనా, నవలా రచయితైనా రికార్డు చేయకుండా ఉండలేడు. అస్తిత్వ ప్రకటన సామూహిక చింతన, మార్కెట్ ఎకానమీ సృష్టించిన బీభత్సాన్ని ఏ ప్రాంతపు కవైనా మేల్కొని నిలదీస్తాడు. నిరంతరం ప్రశ్నిస్తాడు...ఆక్రమంలో సాహిత్యంలో ఈ సంవత్సరం నోబెల్ బహుమతిని గెలుచుకున్న హంగేరియన్ రచయిత క్రాస్నాహోర్కై విభిన్నమైన రచయిత. సాహిత్యం మానవజీవనానుభవ తీరును బట్టి కొనసాగుతుంది. ఆయన ఏది రాసినా మెలాంకలిక్, డిస్టోపియన్ మార్గం లోనే రాసాడు. ఆయన అక్షరాలు సామాజిక సంక్లిష్టతకు దర్పణాలు. ప్రయోగాత్మకత ఆయన రచనల అంతరాత్మ. ఆయన వాక్యాలు ఏక కాలంలో విభిన్న అంశాలను కలుపుకుని అనేక ఉపాఖ్యానాలుగా ఉంటాయి. భిన్నమైన తాత్వికతకు మకుటంగా నిలిచే రచనలే సాహిత్యంలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. క్రశ్నాహోర్కాయ్ సైద్ధాంతిక భూమిక అనిశ్చితి, విచ్ఛిన్నతలసారం. 2025 నోబెల్ సాహిత్య పురస్కారం హంగేరియన్ రచయిత లాస్లో క్రస్నహోర్కాయ్కు లభించడం యూరోపియన్ సాహిత్యంలో ఒక గంభీర ఘట్టం. స్వీడిష్ అకాడమీ ఆయనను "భయానకమైన, అపోకలిప్టిక్ దృష్టిని ప్రతిబింబిస్తూ కూడా కళ శక్తిని నిలబెట్టిన రచయిత"గా అభివర్ణించింది. ఈ ప్రశంస ఆయన సాహిత్య స్వరూపానికే సరిగ్గా సరిపోతుంది — చీకటిలో వెలుగుని వెతికే వాక్యయాత్రికుడిగా ఆయనను పరిచయం చేస్తుంది.



1954లో హంగేరీ లో జన్మించిన క్రస్నహోర్కాయ్, 1985లో వచ్చిన Satantangoతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత వచ్చిన The Melancholy of Resistance, War and War, Baron Wenckheim Returns Home వంటి నవలలు మనిషి ఆత్మలోని పతనం, ఆశల అవశేషాలు, సమాజపు క్షీణతను తాత్వికంగా చిత్రించాయి. ఆయన వాక్యాలు పొడవుగా, పాఠకుడికి ఊపిరి ఆడనివ్వని లోతులను ఇస్తూ ప్రవహిస్తాయి.ఎక్కడా బిందువు ఉండదు, ఒక్కో వాక్యం జీవితానికి ప్రతిబింబంలా లయలేని ప్రవాహంగా సాగుతుంది. క్రస్నహోర్కాయ్ రచనల్లో తరచూ కనిపించే అంశాలు, పతనమవుతున్న నాగరికత, అర్థరహితమైన ఆశ, మనిషి ఒంటరితనం, దైవనిరాకరణ, కళ ద్వారా రక్షణ అనేవి. ఆయన నవలలు చదివేటప్పుడు పాఠకుడు కేవలం కథని కాదు, ఒక మానసిక గుహలో ప్రయాణం చేస్తున్న అనుభవాన్ని పొందుతాడు. అతని రచనలను దర్శకుడు బేలా టార్ సినిమారూపంలో చూపించినప్పుడు (ప్రత్యేకంగా Satantango చిత్రం), ఆ దృశ్య భాష కూడా క్రస్నహోర్కాయ్ వాక్యాల నిదాన గాఢతను ప్రతిబింబించింది. ఇద్దరి కలయిక హంగేరియన్ కళను ప్రపంచస్థాయికి చేర్చింది. క్రస్నహోర్కాయ్ శైలి సులభం కాదు. ఆయన వాక్యాలలో వ్యాకులత ఉంది, అస్తిత్వపు గజిబిజి ఉంది, కానీ వాటిలోనే ఒక కవిత్వపు నిశ్శబ్దం దాగి ఉంటుంది. ప్రతి వాక్యం మనలోని గందరగోళానికి ప్రతిధ్వనిలా మారుతుంది.

ఆయన చైనాలో, మంగోలియాలో చేసిన ప్రయాణాలు, ఆ సంస్కృతుల అనుభవాలు కూడా ఆయన రచనల పై ప్రభావం చూపాయి. క్రశ్నహోర్కాయ్ ఒక ఇంటర్వ్యూలో ఇలా అన్నారు: "For me, a full stop is death. Life does not end, thought does not end, so why should a sentence?" అంటే ఆయన దృష్టిలో ఫుల్‌స్టాప్ అనేది కేవలం వ్యాకరణ చిహ్నం కాదు, అది ఆలోచనకు ముగింపు జీవన ప్రవాహానికి కత్తిరింపు. ఆయన నమ్మకం ప్రకారం జీవితం లేదా మనస్సు ఎప్పుడూ ఆగవు. అందుకే ఆయన రచనల్లో పూర్ణ విరామం అరుదుగా ఉంటుంది. ఆయన శైలిలో వాక్యాలు నదిలా ప్రవహిస్తాయి. ఒక ఆలోచన మరో ఆలోచనను వెంటాడుతుంది; ఒక భావం, ఒక దృశ్యం, ఒక వాక్యరేఖ--- ఏదీ ముగియదు. అతను చెప్పినదాని తాత్పర్యం ఏమిటంటే జీవితం అనేది నిరంతర అనుభవాల ప్రవాహం , అందులో విరామం అనేది కేవలం మరణం లాంటిది. కథ కూడా ముగింపు లేని, నిరంతరమైన చక్రం మొదలుపెట్టిన చోటికే తిరిగి చేరే నిర్మాణం అని ఆయన నమ్మకం. అందుకే ఆయన వాక్యం లాగే కథలు కూడా అనంతం. ఆయన రచన జీవితం, కాలం, ఆలోచన ఎప్పుడూ ఆగవు అనే అస్తిత్వ తత్త్వం మీద నిలబడి ఉంటుంది.

ఫుల్‌స్టాప్ అంటే ఆయనకు "శ్వాస ఆగిపోవడం."
కామాలు ఆయనకు "జీవితపు ఊపిరితిత్తులు."
అందుకే ఆయన రచన "the literature of breathlessness"
ఆయన రచన అబ్బురపరిచే డార్క్ ఫాంటసీ.

ముఖ్యంగా మధ్య ఐరోపా సాహిత్య సంప్రదాయాన్ని తన నవలలకు ఆధారంగా తీసుకున్నారు. Satantango (1985) నవల శిథిలమైన గ్రామ జీవితంలోని మనిషి నిరాశను, సామాజిక, ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ నవల ఆధారంగా ప్రముఖ దర్శకుడు బేళా టార్ ఒక గొప్ప ఫిల్మ్ తీశారు. అది ఏడు గంటల నిడివి సినిమా. The Melancholy of Resistance (1989) ఒక ఊరిలోకి వచ్చిన పాశవిక సర్కస్, దాని తరువాత జరిగే అయోమయం, అరాచకత్వాన్ని చిత్రిస్తుంది. దీనిలో సమాజం ఆక్రమణను ఎదుర్కొనే విధానం, హింస, సంక్లిష్ట ఆత్మగౌరవపు సంఘటనలు ఆకట్టుకుంటాయి. War & War నవల బుడాపెస్ట్ నుంచి న్యూయార్క్‌కి వెళ్లే ఓ ఆర్కైవిస్టు గాథ. దీంట్లో భాషా ప్రవాహం, వాక్య నిర్మాణాల పొడవు విశేషంగా ఉంటాయి. 150పదాలకంటే తక్కువగా ఏ వాక్యమూ ఉండదు. Baron Wenckheim's Homecoming (2016) స్వదేశానికి తిరిగి వచ్చి స్థానిక రాజకీయాల్లో చిక్కుకునే ఒక పాత్రద్వారా సమకాలీన యూరోపియన్ వాస్తవాన్ని పరిశీలిస్తుంది .క్రశ్నహోస్కాయ్ రచనలు "దిగులు, అపార్థం , అపోకలిప్స్, వాస్తవికత, తాత్వికత" అనే అంశాల చుట్టూ తిరుగుతాయి. ఆయన వాక్య నిర్మాణం విచిత్రంగా పొడుగ్గా ఉండి, ఒకే వాక్యాన్ని పలు పేజీల మేర సాగిస్తారు. 11 పేజీల వాక్యాన్ని ఆయన రాశారూ అంటే ఆ పొడవు మీద ఆయనకున్న మమకారం అర్థం చేసుకోవచ్చు. Kafka, Thomas Bernhard వంటి మధ్య ఐరోపా రచయితల ప్రభావం ఆయన రచనలపై కనిపిస్తుంది. సంభ్రమ జనక వాతావరణం, గ్రోతెస్క్య (grotesque excess), అబ్సర్డిజం ఆయన ప్రధాన వస్తువులు. ఆయన కథల్లో విముక్తి, ప్రపంచాన్ని సంస్కరించే తపన, కళా సాధన గురించి చెప్తారు. 'Seiobo There Below' (2008) లాంటి నవలలు తాత్విక దృక్కోణాలతో, కళా సంస్కృతితో నిండి ఉంటాయి.

క్రశ్నహోస్కాయ్ అనేక రచనలను ప్రముఖ హంగేరియన్ దర్శకుడు Bala Tarr సినిమాలుగా రూపొందించారు. 'Satantango', 'Werckmeister Harmonies', 'The Turin Horse' ముఖ్యమైనవి. క్రశ్నహోస్కాయ్ ప్రయోగవాది. ఆయన సాహిత్య ప్రయోగాలు ఆధునిక పోస్ట్‌మోడర్న్ హద్దులను కూడా దాటి అత్యంత గాఢత, తీవ్రత కలవిగా విమర్శకులుతేల్చి చెప్పారు. మానవుడి భయం, నిరాశ, మార్పు కోసం తపన రచనలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన రచనలు నిస్సారం లోనూ తత్త్వ దృష్టిని, ఆత్మవిమర్శనను కలిగి ఉంటాయి. 2025 నోబెల్ అవార్డ్ ఆయన రాసిన "క్విజిటివ్, అపోకలిప్టిక్ కళాభావనలకు" గౌరవంగా లభించిందనుకోవచ్చు మధ్య ఐరోపా సాహిత్య సంప్రదాయం నుంచి ప్రపంచవ్యాప్తంగా సాహిత్యాభిమానులను ఆకట్టుకున్న ఆయన విశ్వవ్యాప్త రచయితగా నిలిచారు.



**- డా.ఎం.వి.రమణ**
99890 00265

## తమిళ సాహిత్యంలో దళిత, స్త్రీవాద

# విలక్షణ స్వరం: పి.శివకామి

**ప రి చ య ం**

భారతీయ సంస్కృతి,నాగరికత, సంప్రదాయాలలో దక్షిణ భారతం వైవిధ్యమైనది. భారతీయ సాహిత్యంలో దక్షిణాది భాషలయినతెతమిళ సాహిత్యంలో దళిత ,స్త్రీవాద విలక్షణ రచయిత్రి : పి.శివకామి లుగు, తమిళ,కన్నడ, మలయాళీ సాహిత్యాల కృషి,చైతన్యం, ప్రేరణ గొప్పది. తమిళనాడు నేల వైవిధ్యభరితమైన విశిష్ట ద్రవిడనేల.అక్కడ కాఫీ తోటలు,సముద్ర జలాలు సహజ ప్రకృతి అందాలతో, ప్రసిద్ధ దేవాలయాలు,రాజుల పాలనలో వెలిగిన సంస్కృతి గల గొప్ప ప్రాంతం. ఇది సాహిత్యం,కళలు గొప్ప ఆదరణ పొందిన చోటు. విద్యాదీపం వెలిగి నగరీకరణ పెరిగి సామాజిక మార్పు అనివార్యమై, అవసరంగా ఏర్పడిన నేపథ్య క్రమంలో తమిళ ప్రాచీనాధునిక సాహిత్య శక్తులు దళితవాదం స్త్రీవాదంపై విశేష కృషి చేశారు



**పి.శివకామి**

కవిత్వంలో ఎన్నో పాయలుగా సాగుతున్న క్రమంలో ఛందోబద్ధమైన కవిత్వం, భావ, అభ్యుదయ, దిగంబర,విప్లవ వచన రచనలు కలవు.దళిత, బహుజన,స్త్రీవాద,అస్తిత్వ భూ భౌతిక ప్రజా పాలన కవిత్వం రెప్ప విప్పింది. సాహిత్యంలో వస్తువు,శైలి, అభివ్యక్తి,రూపం కొత్తదారులు పట్టింది.అది సామాజిక రుగ్మతలపై పోరు, ఉద్యమ రచనగా మొలకెత్తింది. దళిత, బహుజన,స్త్రీవాద,అస్తిత్వ, భూ భౌతిక పాలనలో కవిత్వం రెప్ప తెరిచింది. అది చెన్నై తీరాన్ని తాకిన సముద్రం అలజడి, అంతే ఉద్వేగవడిలో ప్రజావసరాల కోణంలో రచనలు చేశారు ఎందరో తమిళ మహిళా కవయిత్రులు. వారిలో ప్రాచీన యుగం నుండి అవ్వైయార్, కారైక్కల్ అమ్మైయార్, ఆధునిక కవులు,రచయిత్రులు సుకీర్తరాణి,సల్మా,రేవతి కుట్టి,మాలతి మైత్రి కలరు. పేద,దళిత, స్త్రీవాదం, కులం, స్త్రీ గుర్తింపు, సాధికారత మొదలగు ఇతివృత్తాలలో రాశారు. ఇంకా ఇతర కవులలో వివిధ కాలాలకు చెందిన ఆండాళ్, పెరుంకోప్పెందు,వెన్నికుయాతియార్ లను కూడా పేర్కొనవచ్చు.ఆ కోవలోనే సామాజిక సమస్యల పై కలం ఝుళిపించి రచయిత్రి పి.శివకామి ఒకరు.ఆమె నవంబర్ 30,1957 తమిళనాడులోని పెరంబుదూరులో జన్మించిన ప్రసిద్ధ రచయిత్రి,భారతీయ దళిత, స్త్రీవాద తమిళ నవలా రచయిత్రి, పూర్వ ఐ.ఎ.ఎస్ అధికారి కూడా డా.పి. శివకామి. ఆమె తండ్రి ఎం.పళనిముత్తు క్రితం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే. ఆమె హిస్టరీలో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను పొందారు. పి.శివకామి ప్రధానంగా తమిళంలో రచనలు చేసే రచయిత. పళయన కజిదలుం, కుర్రుకు వెట్టు, నలుమ్ తొడరమ్, కడైసి మందర్ ఆమె రచనలలో ముఖ్యమైనవి. భారతదేశంలోని ప్రముఖ దళిత నవలా రచయితల్లో ఒకరిగానే కాకుండా ఆమె సమకాలీన సామాజిక,రాజకీయ సమస్యలపై నిరంతరం తన అభిప్రాయాలను వ్యక్తం చేసే రచయిత్రిగా ఆరు నవలలు, 60కి పైగా చిన్న కథలు రచించారు. పి.శివకామి రెగులర్ గా ఎడిటింగ్ తో టచ్ లో ఉంటుంది.ఆమె 1995 నుండి 'పుతియ కోడంగి' మాసపత్రికకు చురుకుగా రచనలు చేస్తున్నారు.ఆమె ఒకచోట 'బ్యూరోక్రసీ నన్ను అంటరాని మనిషిగా చూసింది' అంటారు తన అంతరంగ తరంగ పొరలు తడుముతూ.ఆమె తాడిత పీడితుల పట్ల కన్సర్న్ తో ఇష్టంగా పనిచేసే సాహిత్యవేత్త, స్వేచ్ఛకోరే ఏ అధికారయినా నిరంకుశ సంకెళ్ళతో లక్ష్యం సాధించడంలో అంత సులువు కాదు.అలాంటి ఆశయాలతో సేవలందించే ఆఫీసర్స్ పోరాట ఆయుధం చేపట్టడం సహజం.ఆ ప్రాసెస్ లో విజయం సాధించిన వారున్నారు. కానీ ఎక్కువగా ఐసొలేట్ చేయబడినా,అన్ టచబుల్ ముద్రతో బాధపడ్డా, గమ్యాన్ని ముద్దాడిన మహిళా అధికారులు కూడా చరిత్రలో ఉన్నారు.ఆ కోవలోనే శివకామి తమిళ నాడులోని దళిత, ఇతర వెనుకబడిన కులాలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలపై అధ్యయన, అవగాహనలు కలిగిన చురుకైన సాహిత్య రచయిత. పి .శివకామి 1989లో 'పళియన కజిదలుం' నవల రాసిన తొలి తమిళ దళిత మహిళ. సాహిత్య, వాణిజ్య విజయం సాధించిన ఈ నవల దళితోద్యమంలో పితృస్వామ్యాన్ని ఎదుర్కొని సంచలనం సృష్టించింది. ఈ నవలను రచయిత స్వయంగా 2006లో ఆంగ్లంలో అనువదించి 'ది గ్రిప్ ఆఫ్ చేంజ్' టైటిల్ తో ప్రచురించారు.ఆమె రెండవ నవల ఆనందమయి మహిళల హింసాత్మక ప్రవర్తన గురించి రాసినది. దాన్ని ప్రీతం కె. చక్రవర్తి 2011 లో 'ది టామింగ్ ఆఫ్ ఉమెన్' టైటిల్ తో ఆంగ్లంలోకి అనువదించారు. ఆమె తొలి కవితా సంకలనం 'కదవద్దైపు' 2011 అక్టోబరులో ప్రచురితమైంది.శివకామి రచించిన నాలుగు నవలలు విమర్శకుల ప్రశంసలు పొందినవి. అవన్నీ దళిత, స్త్రీవాద ఇతివృత్తాలపై కేంద్రీకృతమై థీమ్ తో ఉన్నాయి. సమకాలీన సమాజంలో బలమైన స్త్రీలకు, నిరంకుశ పురుషులకు మధ్య జరిగే సంఘర్షణలు, పోరాటాలు, సంఘటనలు, సమస్యలపై దృష్టి సారించి ఆమె అనేక చిన్న కథలు, కవితలు రాశారు. పితృస్వామ్యాన్ని బలంగా విశ్వసించే పురుషుల చేతిలో బాధపడే స్త్రీల పల్లెటూరి కథను శివకామి నవలలు చిత్రిస్తాయి.తన స్నేహితురాలు రాసిన కథ ఆధారంగా శివకామి 'ఊడాహ' (త్రూ), అనే షార్ట్ ఫిల్మ్ చేసింది. 1995లో ఏర్పాటైన ఈ చిత్రం జాతీయ పనోరమా అవార్డుకు ఎంపికై అదే ఏడాది రాష్ట్రపతి అవార్డును గెలుచుకోవడం గమనార్హం.

తమిళసాహిత్యంలో మూగ గొంతుల కొత్త గొంతుక రచయిత్రి శివకామికి 2025 వర్చోల్ దళిత సాహిత్య పురస్కారం లభించింది. ఏప్రిల్ 13, 2025న చెన్నైలోని నీలం కల్చరల్ సెంటర్ ప్రఖ్యాత రచయిత మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి. శివకామిని వర్చోల్ దళిత సాహిత్య పురస్కారంతో సత్కరించింది. ఎన్నో గ్రంథాలను రచించిన డా.పి శివకామి పళాయని కజిడాలుమ్ (మెన్న ది గ్రిప్ ఆఫ్ చేంజ్ "),1988లో (cf. 2013),రచించారు. పళాయని కజిడాలుమ్ అసీరియార్ కురిపు 1995లో,కురుకు వెట్టు 1999లో,ఇప్పడికూ ఉంగల్ యదార్థముల్ల 1986, నలుమ్ తోడరుమ్ 1989లో, కడైసి మందర్ 1995లో, కదైగల్ 2004లో ఆనందాయి కధవదైప్పు 2011లో రాశారు. ఇటాలియన్ మొదటి ప్రచురణ , 2013లో, మొదటి వెర్షన్ 1988లో, 'జర్మన్ లో నేను జర్మన్ అని పిలుస్తాను', అనువాదం వచ్చింది.థామస్ వోగెల్ ద్రౌపది, హైడెల్బర్గ్ 2020లో తెచ్చిన గ్రంథం కలవు.ఆమె రాసిన ఉదల్ అరసియల్ శరీర రాజకీయాలు రచన కూడా ఉంది. డా.పి.శివకాశి జీవన ప్రస్థానం రచయితగా,ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ గా ఇంకా రాజకీయ నాయకురాలుగా వివిధ కోణాల్లో వైవిధ్యంగా సాగింది. రచయితగా దళిత సాహిత్యం విశేషంగా రచించిన కోణంలో దళిత వాదం,స్త్రీవాదం కలవు.అదే ఒరవడిలో ప్రభుత్వ అధికారిగా, రాజకీయాల్లో కూడా స్త్రీల సమస్యలు,స్త్రీ సమానత్వంకోసం కృషి చేశారు.ఆమె సివిల్స్ లో విజయం పొందాలనే తన తండ్రి మాజీ ఎం.ఎల్.ఏ .బలమైన కోరికకు తోడు తన విద్యావ్యాసంగంలోని గట్టి పునాదులతో పాటు తనలోని ఇతరేతర స్కిల్స్ దోహద పడ్డాయని అంటారు శివకామి.మరోవైపు ఆమె ప్రభుత్వ అధికారిగా టూరిజం శాఖలో,ఉద్యోగ ఉపాధి శాఖల్లో సుదీర్ఘకాలం అందించిన సేవలు సాహసోపేతం, గణనీయం కూడా.ఆమె పేద ప్రజలు, దళితులు,లంబాడీ ఆదివాసీలు,స్త్రీలు కేంద్రంగా పనిచేసి వారిలో వెలుగులు నింపారు.అందులో ఆమె పర్యాటక శాఖలో సుదీర్ఘ కాలం పని చేశారు.ఆమె కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కూడా సేవచేశారు. నష్టాల్లోపడ్డ తమిళనాడు పర్యాటక కార్పొరేషన్ ను లాభాలబాట పట్టించారు ఆమె. ఫలితంగా ఆమెను టోక్యో,జపాన్ వేదికగా తూర్పు ఆసియాకు ప్రాంతీయ డైరెక్టర్ గా,భారత ప్రభుత్వం నియమించడం సేవచేసేందుకు మరింత స్పేస్, వైటాలిటీ వెసులుబాటు పొందారు .బాల కార్మికుల వెట్టిచాకిరి నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషించారు. పి.శంకర్ ఐఏస్ కార్యదర్శి,కార్మిక శాఖ మార్గదర్శకంలో అదనపు కార్యదర్శి హోదాలో పనిచేసి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి 14సంవత్సరాలలోపు పిల్లలు అగ్గిపుల్లల ఫ్యాక్టరీ, ఫైర్ వర్క్స్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులుగా గుర్తింపులో ఏడు జిల్లాలు తిరిగాను అంటారు శివకామి. బాలకార్మిక నిర్మూలనకు నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, ఆ పనిని సాధించారు.అలాగే పాఠశాలలు, కళాశాలలలో ఉద్యోగం,ట్రైనింగ్ కమీషనర్ గా,ఉద్యోగ మేళా క్యాంప్స్ ఏర్పాటు చేసి ఉద్యోగ కల్పనలో బహుముఖంగా కృషి చేశారు.ఈ నమూనా ప్రాజెక్టునే తర్వాతి నాయకులు ప్రాధాన్యతగల స్కీం గా రూపొందించడం గొప్ప సంతృప్తినిచ్చిందని అంటారు. ఒక్కమాటలో,డ్యూటీని దైవంగా భావించి, శక్తివంచన లేకుండా భాధ్యలు నిర్వర్తించాను, పైవారి మన్ననలు పొందారు.ఎందరికో దారిదీప మయినారు. పి.శివకామి 1979నుండి అందించిన విభిన్నమైన విశిష్ట సేవల నుండి వాలెంటరీ రిటైర్మెంట్ పొంది డిసెంబర్ 2009లో అంబేద్కర్ ఆలోచనలు ,రచనలకు అనుగుణంగా "సముగ సమతుల పద్దై" (Party for social equality) స్థాపించారు.సమాజిక సమస్యలపైన పోరాడారు. దారిద్ర్యరేఖ దిగువశ్రేణి ప్రజలలో పేదరిక నిర్మూలనకు చిన్న కమతాల భూమిని అందించినచో ఒక పరిష్కారం దొరుకుతుందని తలచారు.అందుకైప్రయత్నం చేశారు. ఇల్లులేనివారి ఇల్లు,పొలంలేని వారికి వచ్చే పొలం,ప్రాథమిక పాఠశాల దళిత,ఆదివాసీ నివాసాలలో ఉండాలని అది కొంతవరకు సామాజిక మార్పుపై మంచి ఫలితాలిస్తుందని ఆమె కృషిచేశారు. స్త్రీలకు 50%ఉద్యోగ కల్పన,స్త్రీల ప్రాతినిధ్యం, వయోవృద్ధులకు వైద్య ఆరోగ్య సదుపాయాల కల్పన ప్రతి లక్ష జనాభాగల బ్లాక్ పరిధిలో తీసుకురావడం ఆశయాలతో పార్టీని ఉద్దేశ్యాలుగా కృషిచేశారు.మొత్తంగా సామాజిక మార్పును ఆశించారు.


శివకామి తమిళ నవలా రచయిత్రిగా మారిన తొలి దళిత గొప్ప మహిళగా పేరుపొందారు.ఆమె ఆశయాలు, ఆలోచనల సరళి సగటు సామాన్య పేదను,స్త్రీని సంపూర్ణంగా అడ్రస్ చేసిందడంలో అతిశయోక్తి ఇసుమంతైనా కనిపించదు. అంత గొప్ప రచయిత్రి,అఖిల భారత సేవల అధికారి,ఉద్యమకర్త, సామాజిక మార్పుకోసం తన బతుకంతా తన రచనలు, అధికారిక పాలనాపగ్గాలు, ఉద్యమాలు ఆయుధాలుగా పేదలు,దళితులు,స్త్రీల అభ్యున్నతి, ప్రగతికోసం చేసిన కృషి చరిత్రలో శిలాశాసనాలుగా ముందు తరాలను చైతన్యపరుస్తాయి.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు,**
98493 05871

# ఆ కన్నుల్లో సౌందర్య దృశ్యాలు

నేను రోజూ చూసే ఆ మనుషులే
నీ అక్షరాల్లో
నాకు కొత్త మనుషుల్లా కనిపిస్తారు
నేను రోజు చూసే ఆ దృశ్యాలే
నీ కళ్ళల్లో
సౌందర్యకేంద్రాలవుతాయి
నేను రోజూ మాట్లాడే ఆ మనుషులే
నీ గొంతులో
కొత్త మానవ సంబంధాలతో పుష్పిస్తారు
నేను రోజూ తీసే ఆ రాగమే
నీ స్వరంలో
ఓ కన్నీటి కెరటమయ్యో
ఓ ఆనంద తరంగమయ్యో
హృదయమంతా పల్లవింపజేస్తుంటావు

నీలా నేనెందుకు చూడలేకపోతున్నాను
నీలా నేనెందుకు వినలేకపోతున్నాను
నీలా నేనెందుకు పాడలేకపోతున్నాను
నా కళ్ళకంటుకున్న
ఆ మకిలిపట్టిన కళ్ళజోడుని తీసెయ్యాలి
నా చెవుల్లో నిండిన



ఆ నిర్లక్ష్యపు గులిమినంతా
బయటకు తోసెయ్యాలి
నా గొంతుకున్న
ఆ మదించిన అహంకారన్నంతా కడిగెయ్యాలి

ఇదేమిటిప్పుడు
నా రూపమంతా మారిపోయింది
ఇదేమిటిప్పుడు
ఎటుచూసినా ఈ పంచేంద్రియాల్లో
కొత్త పారవశ్యపు పులకరింతలు
వేయిచేతులతో పిలుస్తున్నాయి!

**- ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు,**
99896 28049

# రచనలకు ఆహ్వానం

**సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..**

**మీ రచనలు పంపాల్సిన చిరునామా:**
**mahaapatrika@gmail.com**
**whatsapp 9247580946**

# పుస్తక సమీక్షల కోసం...

**తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ దిగువ చిరునామాకు పంపించగలరు.**
**43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034.**

## చిన్నారులకు తప్పని సరిగా
# పోలియో చుక్కలు వేయించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ మహా;** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ నగరం లోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణాల లో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. అనంతరం రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి దేశానికి సంపదని పిల్లల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలలో రక్తహీనత సమస్యలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు నిర్వహించుకుని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ పట్టణ ప్రాంతంలో ఈ వ్యాక్సినేషన్ (ఆదివారం) ఈరోజు నిర్వహిస్తున్నామని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ పిల్లలను వ్యాక్సినేషన్ సెంటర్ కి తీసుకువచ్చి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరినారు. వ్యాక్సినేషన్ తీసుకోవడానికి అర్హత కలిగిన 20వేల 121 మంది పిల్లల గాను 98 శాతం మంది పిల్లలకు ఇవ్వడం జరిగినదని తెలిపినారు. ఈరోజు పోలియో వ్యాక్సినేషన్ తీసుకొని పిల్లలను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి మిస్సయిన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపినారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సి కె ఎం, ఎంజీఎం ,చింతల్, దేశాయిపేట ,పోర్ట్ వరంగల్ ,కీర్తి నగర్ , రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట ,కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇవ్వబడుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన కేంద్రాలలో సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు . అలాగే ట్రాన్సిస్ట్ పాయింట్లలో 24 గంటలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈరోజు రాత్రి 12 గంటల 28 నిమిషాలకు వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రారంభించామన్నారు. కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా మొత్తము 20, 101 మంది పిల్లలకు గాను 19,546 మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసి 97% రికార్డయినదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 35 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్టేట్ అబ్జర్వేర్స్ డాక్టర్ ప్రసాద్, అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ , స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో నేడు ప్రజావాణి కార్యక్రమం

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నేడు (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఉదయం 10.30 గంటలకు జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల వచ్చే ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

**వరంగల్ మహా;** ధర్మసాగర్ వద్ద మిషన్ భగీరథకు చెందిన 60 ఏంఎల్డి మోటార్ లలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల రెండు రోజులు (సోమ మంగళ వారాలు)నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధి లోని విలీన గ్రామాలతో పాటు అండర్ రైల్వే గేట్ ప్రాంతం లో రెండు రోజులు నీటి సరఫరా జరగదని ఈ ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియో మనందరి బాధ్యత

**ప్రతి ఒక్కరు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే,మేయర్,కలెక్టర్, కమిషనర్**

**హన్మకొండ మహా;** పిల్లలు పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 05 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించ గలమని తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వారు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కో కుటుంబం, ఒక్కో చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుండి మిగలకుండా ఉండాలని మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు



- ఒక సామాజిక బాధ్యత కూడా అని అన్నారు. ప్రభుత్వం నుంచి ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోందని ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు. పోలియో ని పూర్తిగా నిర్మూలించాలంటే - మనం అందరం కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం హాస్పిటల్ లో మెటర్నటి వార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈవి శ్రీనివాస్ రావు, డిఎంహెచ్వో అప్పయ్య, సూపరెండెంట్ విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు సేయింట్ పాల్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

## భూమి పేదలదే కార్మికుడే రాజు అన్న నాయకుడు భగవాన్ దాస్

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

**భగవాన్ దాస్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మేయర్, కుడా చైర్మన్**



**హన్మకొండ మహా;** బి.ఆర్.భగవాన్ దాస్ 22వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద ఉన్న బి.ఆర్ భగవాన్ దాస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ భగవాన్ దాస్ స్వతహాగా ప్రజల సమస్యల పట్ల గాఢమైన చైతన్యం కలిగిన నాయకులన్నారు. ఆయన జీవితమే ఒక పోరాటమని వరంగల్ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం, ప్రజలకు తాగు సాగునీటిని అందించే దిశగా ఎస్సారెస్పీ కాలువ కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన ఉద్యమ జీవితం ఒక ప్రజాస్వామ్య పరమైన ఆశయం కోసం సాగిన నడక అని ఎల్ఐసి బ్యాంకింగ్ రంగాల కార్మికులకు మద్దతుగా ఆయన అనేక పోరాటాలు చేసిన విధానం అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచిందన్నారు. భగవాన్ దాస్ ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో తలమానికంగా నిలిచారని, కార్మికుల కనీస వేతనాలు, భద్రతా నిబంధనలు, సేవా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక కార్మికుల జీవన ప్రమాణాలను మార్చాయని తెలిపారు. ఆయన కుమారుడు బిఆర్ లెనిన్ కూడా పితామహుని మార్గంలో కొనసాగుతున్నారని వామపక్ష ఆలోచనలతో జర్నలిజంలో, ప్రజాసేవలో చురుకుగా ఉన్నారన్నారు. భగవాన్ దాస్ జీవితమే ఓ పాఠశాల ఆయన చూపిన మార్గం ఇప్పటికీ ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో తెలియజేస్తోందని అన్నారు. ఆయన సేవలను గుర్తించుకోవడం మాత్రమే కాదు, ఆ సేవల దిశగా మనం ముందుకు సాగడమే నిజమైన నివాళి అని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయిని అన్నారు.

## సింగరేణి కబ్జాకు గురైన భూమిని కాపాడేందుకు
# ప్రహరీ గోడ నిర్మించాలి

**సింగరేణి యాజమాన్యానికి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి**



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణంలో పద్మశాలి భవనం గోడను ఆనుకొని ఉన్న సౌత్ క్రాస్ కట్ ఘని భూమిని దేవుడి పేరుతో కబ్జా చేయుట సరైంది కాదని సిపిఐ,కాంగ్రెస్,టిడిపి, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, అన్ని పార్టీల అఖిలపక్షం భూమి వద్దకు చేరుకొని అక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని పద్మశాలి భవన్ ట్రస్ట్ వారు భూమిలోకి రెండు గేట్లు ఓపెన్ చేసి భూకబ్జాకు పాల్పడుతున్నారని సింగరేణియాజమాన్యం ఇట్టి భూమిని కబ్జా కి గురికాకుండా చూడాలని ప్రజాప్ర యోజనాలకు సంబంధిత భూమిని ఉపయోగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు అన్నారు.సిపిఐ, ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ సింగరేణి ప్రభుత్వ భూములు కబ్జా చేయుటకు రియల్ ఎస్టేట్ మాఫియా పూనుకోవడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు.సింగరే ణి కి సంబంధించిన భూమిని ఎట్టి పరిస్థితుల్లో కబ్జా కాకుండా అఖిలపక్షంగా డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే,సింగ రేణి యాజమాన్యం భూమి కబ్జాకాకుం డా చూడాల్సింది గా కోరారు. బెల్లంపల్లి కోల్ బేరింగ్ ఏరియా,బెల్లంపల్లి పట్ట ణంలో 12 గనులు నడిచాయని,ఇందు లో కూడా 50% మాత్రమే బొగ్గును తీయడం జరిగిందని, నేటికే 50% బొగ్గు అలాగే ఉందిని,ప్రభుత్వం తో పాటు సింగరేణియాజమాన్యం శ్రావణ పల్లి అండర్ గ్రౌండ్ మైన్, ఓపెన్ కాస్ట్ ను ప్రారంభించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు.మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం సింగరేణి సూప ర్ బజార్ దగ్గర పెద్ద గొయ్యి ఏర్పడిందని అందులోంచి వచ్చే నీరు కాలనీ లోని నివాసాలలోకి వచ్చి ప్రజలు పడుకో లేని స్థితి ఏర్పడిందని అంతటి ప్రమాదం కరమైనటువంటి భూమిని కబ్జాదారులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలనే ఆలోచన దురదృష్టకర మని వారన్నారు.టిడిపి పట్టణ అధ్య క్షులు మనిరాంసింగ్ మాట్లాడుతూ ఇది అబెండెడ్ మైన్ అంటే నిషేధిత ప్రాంతం కనుక ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సింగరేణియాజమాన్యం ఇట్టి భూమిని చుట్టూకాంపౌండ్ వాల్ కట్టి కబ్జాదారుల నుంచి రక్షించవలసిన అవసరం ఉందన్నారు. సిపిఐ ఎం ఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగర్ల శంకర్ మాట్లాడు తూ పద్మశాలి సంఘం పేరుపైన గుడి కట్టి దాని వెనకాలే ట్రస్ట్ పేరుతో ఫంక్షన్ హాల్ కట్టి వ్యాపార దోపిడీకి పాల్పడుతున్నారని, ప్రభుత్వం సింగరేణిభూమి నీ పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్పనరసయ్య మాట్లాడుతూ పద్మశాలి భవన్ ట్రస్ట్ సభ్యులు భూమినీ కబ్జా చేయుటకు తహతహలాడుతున్నారని కబ్జాని అఖిలపక్షం ముక్తకంఠం తోటి వ్యతిరేకిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరామ్ మాట్లాడుతూ అఖిలపక్షంగా సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరుగుతుందని పద్మశాలి భవన్ నుండి ఈ భూమిలోకి రావడానికి వేసిన గేట్లను వెంటనే మూసివేయాలని యాజమాన్యం మూయని యెడల మేమే మూసేస్తామని తక్షణమే వాటిని బంద్ చేయాలన్నారు. 31 వ వార్డు బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని పార్టీలు నాయకులు కబ్జాకు వ్యతిరేకంగా ఇక్కడికి రావడం కబ్జాను అడ్డుకోవడం ఎంతో సంతోషదాయకమని ఎట్టి పరిస్థితిలో భూమి సింగరేణి యాజమాన్యం ఆధీనంలోకి కి తీసుకోవాలని లేదా వార్డు లోని పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్,టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్ర మాణిక్యం, సిపిఐ పట్టణసహాయకార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, టిడిపి నాయకులు బి మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ జనరల్ సెక్రెటరీ ఆడెపు మహేష్, అఖిల పక్ష నాయకులు గోలేటి రాయలింగు, శనిగరపు రాజేందర్,జంజిరాల మనోహర్,కుమ్మరి శంకర్, ప్రదీప్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనలో గుర్తింపు
# సంఘం విఫలం

**ఏరియాలో పెద్ద ఎత్తున సిఐటియుకు ఆదరణ**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**



**మందమర్రి, మహా :** సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) పూర్తిగా విఫలం అయ్యిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ లు విమర్శించారు. ఆదివారం మందమర్రి సిఐటియు యూనియన్ కార్యాలయంలో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఏఐటీయూసీ సంఘం గెలిచి రెండు సంవత్సరాల కాలపరిమితి పూర్తి కావస్తున్న కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గెలిచిన గుర్తింపు ప్రాథమిక సంఘాలపై అసంతృప్తితో కార్మికులు ఉన్నారని వెల్లడించారు. ఇటీవల సింగరేణి సి అండ్ ఎండి చైర్మన్ తో జరిగిన సమావేశంలో కార్మికుల సొంతింటి కల, పెరిక్స్ మీద ఐటి మాఫీ, మారు పేర్లు, దసరా సెలవు మార్పు వంటి అంశాలు పరిష్కారం అవుతాయనుకున్న కార్మికులు నిరాశే కలిగిందని పేర్కొన్నారు. కార్మిక సమస్యలు యాజమాన్యం పరిష్కరించకపోతే మిగిలిన కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని చెప్పి మళ్ళీ సింగరేణి అధికారులను కలుస్తూ సానుకూలత వ్యక్తం చేశారంటూ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేసే ప్రయత్నాలు గుర్తింపు సంఘం చేస్తుందని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ విధానాల వల్ల సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందని ఇటు రిఫరల్ పేషెంట్లకు నష్టం జరుగుతున్నదని, మరోవైపు మెడికల్ బోర్డు ఆపడం వల్ల చాలామంది కార్మికులు మెడికల్ బోర్డు కొరకు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇంటర్వ్యూలు జరిగి మెడికల్ ఫిట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తుందని తెలిపారు. విజిలెన్స్ పెండింగ్ కేసులు, రివ్యూల పేరుతో ఫిట్ ఇవ్వకుండా, ఇన్వాల్యుయేషన్ చేయకుండా తిప్పుకోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. ఈ విషయాన్ని గెలిచిన సంఘాలు పట్టించుకోక పోవడం సరైనది కాదని ఇతవు పలికారు. యాక్టింగ్ చేస్తున్న డిసిగ్నేషన్లను అలాగే కొనసాగిస్తూ వారికి ప్రమోషన్లను ఇవ్వకపోవడం వలన కొన్ని డిసిగ్నేషన్ల కాలీలు అలాగే మిగిలిపోతున్నాయని స్పష్టం చేశారు. కార్మిక సంఘాల పట్ల, యాజమాన్య తీరు పట్ల కార్మికులు అసంతృప్తి మరింత పెరిగితే పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నాయని చెప్పారు. దీపావళి పండుగ సమీపిస్తున్న దృశ్య లాభాల బోనస్ ఎప్పుడు ఇస్తారో తేదీని ప్రకటించాలని వెల్లడించారు. మందమర్రి ఏరియాలో కార్మికులు సిఐటియు నీ ఆదరిస్తున్నారని రానున్న రోజుల్లో మరింత మంది చేరికలతో ఏరియాను కైవసం చేసుకుంటామని జోష్యం చెప్పారు. త్వరలో వేసే కొత్త పిట్ కమిటీలలో యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈమధ్య యువత పెద్ద ఎత్తున యూనియన్ లో చేరుతున్నారని వారిని మరింత చైతన్యవంతం చేసుకునేలా క్లాసులు నవంబర్లో నిర్వహిస్తామని తెలిపారు. ఏరియాలో రక్షణ కమిటీలు సరైన విధంగా పని చేయకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అతి కొద్ది రోజుల్లో కార్మిక సమస్యలను తెలుసుకొని సింగరేణి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రటరీ పసునూటి శ్రీకాంత్, సివిల్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, కేకే5 ఆర్గనైజర్ బద్రి.ఆదర్శ్, కాసిపేట 1 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నాగవల్లి శ్రీధర్, కాసిపేట 2 ఫిట్ సెక్రటరీ బుద్ధ సురేష్, శాంతిఖని ఇంచార్జ్ జడల ప్రవీణ్ పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే, చైర్మన్




**హన్మకొండ మహా;** క్రేడాయి (కన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథులు స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్త దాతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఏ సి పి ప్రశాంత్ రెడ్డి, క్రెడాయి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్ ఎలక్టెడ్ ప్రెసిడెంట్ కంది శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి రవికాంత్ రెడ్డి ట్రెజరర్ వరుణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నతల్లిని ఆదరించని కుమారుడు

**కుమారుడు ఇంటి ఎదుటన నిరసన చేపట్టిన తల్లితోపాటు కుమార్తె**


**బెల్లంపల్లి, మహా:** జన్మనిచ్చిన తల్లిని నిరాదరణకు గురిచేసిన కుమారుడి వైఖరితో అలోవేదన గురై ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తి కుమారుడి నివాసం ఎదుటన నిరసనలు చేపట్టారు.వృద్ధాప్యంలో తనకు ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు తిండి పెట్టకపోగా, తన ఇంట్లో తనను ఉండనివ్వడం లేదని ఓ తల్లి తన ఇంటి ఎదుట కూతురితో కలిసి నిరసన చేపట్టింది. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన పొట్ట బాల మల్లమ్మకు నలుగురు కుమారులు, ఒక కూతురు. కాగా తన భర్త సింగరేణి ఉద్యోగం చేయగా ఆ ఉద్యోగంను తన కుమారులలో ఒకరైన పొట్ట రమేష్ కు ఇవ్వడం జరిగింది. కాగా అనంతర కాలంలో ముగ్గురు కుమారులు అనారోగ్యంతో మరణించగా, తన భర్త ఉద్యోగం చేస్తూ తన బాగోగులు చూడాల్సిన తన కొడుకు రమేష్, కోడలు తనకు తిండి పెట్టకుండా పట్టించుకోవడం మానేసాడని ఇంటి నుంచి వెళ్లగొట్టారని వృద్ధురాలు వాపోయింది. దీంతో ఇన్ని రోజులు తన కూతురి వద్ద ఉన్నానని, ఈ విషయమై



బస్తీ పెద్దమనుషులను సంప్రదించగా ఆదివారం పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని పిలిపించి రాకుండా మొఖం చాటేసాడని తెలిపింది. తమ ఆస్తి మొత్తం అతని గుప్పిట్లో పెట్టుకున్నాడని తన మరో కుమారుడు తిరుపతి, అతని భార్య చనిపోగా వారి పిల్లలు అనాథలుగా మారారని, తమకు వచ్చే వాటాను ఆ పిల్లలు అడగగా వారిని బెదిరింపులకు గురి చేసినట్లు తెలిపారు. తన భర్త ఆర్జించిన భూమిని సైతం కాజేయడం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బస్తీ పెద్దమనుషులు, ఉన్నత అధికారులు తమకు న్యాయం చేయాలని అప్పటివరకు ఇంటి ముందు నిరసన చేపడతానని వృద్ధురాలు స్పష్టం చేసింది.

## కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**బెల్లంపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పా లి. పి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. ఆదివారం నాడు బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును పంపిణీ చేస్తూ ప్రజలకు ఆయన వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి గ్యారెంటీ కార్డు ద్వారా అమలుకాని హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో కాసిపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర సేవికా సమితి ఉత్సవాలు




**వరంగల్ మహా;** రాష్ట్ర సేవికా సమితి విజయ దశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వరంగల్ లోని కె కన్వెన్షన్ హాల్, వరంగల్ చౌరస్తాలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా బాలికలచే ప్రదర్శించ బడిన యష్టి, యోగ్చాప్, అభినయ గీతాలు,ఏకపాత్రాభినయనం వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గుజ్జులా సౌమ్య మాట్లాడుతూ నేటి కాలంలో స్త్రీల ప్రాముఖ్యత,లింగ భేద విషయాలు తెలుపుతూ ప్రతి స్త్రీ ఈ సంస్థలతో మమేకమై దేశభక్తి కలిగి సబలలుగా వర్ధిల్లాలని తెలిపారు. తదనంతరం ప్రధాన వక్తగా విచ్చేసిన రాష్ట్ర సేవికా సమితి ప్రాంత సహా కార్యవాహిక పాల గుమ్మి భాస్కర లక్ష్మి మాట్లాడుతూ సంఘటిత కార్యాల ద్వారా విజయాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకులు పరమ పూజానీయ డాక్టర్జీ దర్శించిన ఆత్మ నిర్భర భారత్ గూర్చి ప్రస్తావించారు. అంతేకాకుండా ప్రస్తుతం మన దేశం ఏ విధంగా అభివృద్ధి పథంలోకి దూసుకొని వెళ్తుందో దానిని మరింత పురోగమ దిశలోకి తీసుకొని వెళ్ళే బాధ్యత నేటి తారం మీదే ఉందని గుర్తుచేశారు. అలాగే 89 సంవత్సరాలు పూర్తి చేసుకొని 90 వ సంవత్సరం లోకి అడిగిడుతున్న రాష్ట్ర సేవికా సమితి స్థాపకులు వందనీయ లక్ష్మీబాయి కేల్కర్ ను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సంచాలిక డాక్టర్ మాగంటి అరుణ, వరంగల్ జిల్లా కార్యవాహిక మద్దాల అర్చన, హన్మకొండ జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత, ప్రాంత అధికారిని జ్యోతక్క, పూర్వ వరంగల్ సంఘ చాలిక పోకల జ్యోతిర్మయి లు పాల్గొన్నారు.




# తెలుగు రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనదారులకు శుభవార్త!

**హైదరాబాద్:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) చార్జింగ్ సొల్యూషన్స్ అందించే థండర్‌ప్లస్ తాజాగా వాహనాల దిగ్గజం టాటా మోటర్స్‌తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడుతో పాటు మరో అయిదు రాష్ట్రాల్లో చిన్న వాణిజ్య వాహనాల చార్జింగ్ కోసం కొత్తగా 5,000 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లను థండర్‌ప్లస్ ఇన్‌స్టాల్ చేయనుంది. వాణిజ్య వాహనాల పోర్ట్‌ఫోలియోను విద్యుదీకరించుకోవాలన్న టాటా మోటర్స్ ప్రయత్నాలకు ఇది సహాయకరంగా ఉండనుంది. నిరాటంకమైన, విశ్వసనీయమైన, విస్తరించతగిన విధంగా ఈవీ చార్జింగ్ స్టేషనలను అందుబాటులోకి తేవడం తమ లక్ష్యమని థండర్‌ప్లస్ సీఈవో రాజీవ్ వైఎస్‌ఆర్ తెలిపారు

**తెలుగు రాష్ట్రాల్లో టాటా పంచ్‌కు డిమాండ్**


తెలుగు రాష్ట్రాల్లో ఎస్‌యూవీలకు అప్‌గ్రేడ్ కావాలనుకునే కస్టమర్లు తమ పంచ్ వాహనం వైపు మొగ్గు చూపే ధోరణి నెలకొందని టాటా మోటర్స్ ప్యాసింజర్ వెహికల్స్ (టీఎంపీవీ) తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య కాలంలో తమ మొత్తం అమ్మకాలకు సంబంధించి తెలంగాణలో 21 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 25 శాతం వాటా పంచ్‌దే ఉందని పేర్కొంది. హైదరాబాద్, విజయవాడలో ఈ ఎస్‌యూవీ విక్రయాలు రెండింతలు పెరిగాయని కంపెనీ వివరించింది. నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా టాటా మోటర్స్ విక్రయాల్లో పంచ్ వాటా 33 శాతంగా నమోదైనట్లు పేర్కొంది. సెప్టెంబర్‌లో దేశీయంగా టాప్ 5 కార్లలో ఒకటిగా నిల్చిందని వివరించింది.

# బంగారాన్నే నమ్ముతా..

## జోహో సీఈఓ శ్రీధర్ వెంబు



బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతూ ఆకాశాన్ని తాకుతున్నాయి. అదే సమయంలో క్రిప్టో కరెన్సీకి కూడా క్రేజ్ పెరుగుతోంది. అయితే స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలతో వార్తల్లో నిలుస్తున్న జోహో వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీధర్ వెంబు.. తాను బంగారాన్నే నమ్ముతా అంటున్నారు. క్రిప్టో క్రేజ్ లేదా తాజా మార్కెట్ ట్రెండ్‌లకు లోనుకాకుండా బంగారాన్ని సంపదకు విశ్వసనీయమైన నిల్వగా కొనసాగిస్తున్నారు. కరెన్సీ క్షీణతకు రక్షణగా బంగారాన్ని భావించే శిబిరంలో 25 సంవత్సరాలుగా కొనసాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు శ్రీధర్ వెంబు 'ఎక్స్'(ట్విటర్)లో ఓ పోస్ట్ పెట్టారు. తనకు క్రిప్టోకరెన్సీలపై ఆసక్తి లేదని, బంగారాన్ని స్థిరమైన, కాలాతీత పెట్టుబడిగా చూస్తానని పేర్కొన్నారు. లిన్ ఆల్డెన్ అనే స్థూల ఆర్థిక వ్యూహకర్త చేసిన విశ్లేషణలో కూడా ఇదే భావనను సమర్థిస్తుందని ప్రస్తావించారు. ఆమె పరిశోధన ప్రకారం, అమెరికా ట్రెజరీ బాండ్లు, స్టాక్స్,రియల్ ఎస్టేట్ వంటి ఆస్తులు ద్రవ్యోల్బణాన్ని అనుసరించే బంగారాన్ని దీర్ఘకాలంలో అధిగమించలేకపోయాయి. ఆల్డెన్ చెప్పినట్లు, కేవలం 4 శాతం స్టాకులే మార్కెట్ రాబడికి ముఖ్య కారణమవుతాయి. రియల్ ఎస్టేట్ కూడా పన్నులు, నిర్వహణ ఖర్చులు, ద్రవ్యోల్బణం వంటి అంశాల వల్ల బంగారంతో పోలిస్తే తక్కువ పనితీరు చూపించింది. ఇదిలా ఉండగా, 2025లో ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు, అమెరికా-చైనా ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణ భయాలు వంటివి బంగారం ధరలు ఔన్స్‌కు 4,000 డాలర్లు (రూ. 3.57 లక్షలు) దాటేలా చేశాయి. ఈ పరిణామాలు వెంబు నమ్మకాన్ని మరింత బలపరుస్తున్నాయి. శ్రీధర్ వెంబు లాజిక్ స్పష్టంగా ఉంది. బంగారం తక్షణ లాభాల కోసం కాదు, ఇది దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కోసం. "బంగారం ఓర్పునకు సంబంధించినది" అని చెబుతూ, ఆధునిక హైప్‌తో నిండిన పెట్టుబడి ప్రపంచంలో ఆయన దృఢమైన వైఖరి విశిష్టంగా నిలుస్తోంది.



# టాటా మ్యుచువల్ ఫండ్ యాప్‌లో కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ:** ఈక్వల్-వన్‌మనీ సంస్థతో కలిసి టాటా మ్యుచువల్ ఫండ్ యాప్‌లో పోర్ట్‌ఫోలియో 360 ఫీచరును ప్రవేశపెట్టినట్లు టాటా అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 సందర్భంగా దీన్ని ఆవిష్కరించింది. వివిధ బ్యాంకు ఖాతాలు, ఫండ్స్, ఈక్విటీలు, ఎఫ్‌డీలు మొదలైన వాటి వివరాలన్నీ ఒకే దగ్గర చూసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని సంస్థ సీఈవో ప్రతీత్ భోబె తెలిపారు. రిటైర్మెంట్‌లాంటి ఆర్థిక ప్రణాళికలు వేసుకునేందుకు ఇన్వెస్టర్లకి సహాయకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశపెట్టిన కొద్ది నెలల్లోనే టాటా మ్యుచువల్ ఫండ్ యాప్ డౌన్‌లోడ్‌లు 6 లక్షల పైగా నమోదైనట్లు వివరించారు. పారదర్శకత, ఆవిష్కరణలపరంగా అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ పోర్ట్‌ఫోలియో 360ని తీర్చిదిద్దినట్లు ఈక్వల్-వన్‌మనీ వ్యవస్థాపకుడు కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# ఇన్సూరెన్స్ ఏజంట్లను కాపాడుకోవడం కష్టమైపోయింది..



జీవిత బీమా కంపెనీలకు ఏజంట్ల రిటెన్షన్ (వారు వైదొలగకుండా అట్టే పెట్టుకోవడం) సవాలుగా ఉంటోందని టాటా ఏఐఏ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ (ప్రొప్రైటరీ బిజినెస్, అలైడ్ చానల్స్) అమిత్ దవే తెలిపారు. బీమా రంగ నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదిక ప్రకారం పరిశ్రమలో కొత్తగా 9.7 లక్షల మంది జీవిత బీమా ఏజంట్లు చేరగా, 6.9 లక్షల మంది నిష్క్రమించినట్లు చెప్పారు. సత్వర ప్రయోజనాలు లభిస్తాయంటూ పరిశ్రమపై నెలకొన్న అభిప్రాయమే ఇందుకు కారణంగా ఉంటోందని తెలిపారు. ఇలా ఏజంట్ల నిష్క్రమణ అనేది వ్యాపారాన్ని స్థిరంగా కొనసాగించడానికి, కస్టమర్ల నమ్మకాన్ని పొందడానికి సవాలుగా ఉంటోందని దవే తెలిపారు. ఈ నేపథ్యంలో ఏజంట్లను రిటైన్ చేసుకునేందుకు పరిశ్రమ పలు ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. క్లయింట్ కమ్యూనికేషన్, డిజిటల్ టూల్స్ మొదలైన వాటిల్లో కంపెనీలు శిక్షణనిస్తున్నాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచుతున్నాయన్నారు.

# రాబర్ట్ కియోసాకి హెచ్చరిక: ఈ ఏడాదే అతిపెద్ద క్రాష్!




ఎక్స్ వేదికగా పెట్టుబడికి సంబంధించిన విషయాలను పేర్కొంటూ ఉండే.. రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత 'రాబర్ట్ కియోసాకి' మరో ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో.. ఈ ఏడాది అతిపెద్ద క్రాష్ జరుగుతుందని హెచ్చరించారు. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద క్రాష్ జరుగుతుందని.. నేను ముందే ఊహించాను. ఆ క్రాష్ ఈ ఏడాది జరుగుతుంది. బేబీ బూమ్ రిటైర్మెంట్లు తుడిచిపెట్టుకుపోబోతున్నాయి. కియోసాకి ప్రకారం.. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను పొందే అవకాశం ఉందని, ఇదే అతిపెద్ద క్రాష్ అని స్పష్టంగా అర్థమవుతోంది. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడానికి టారిఫ్స్ ప్రభావం, ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ అనిశ్చితి మొదలైనవి ప్రధాన కారణాలు. డబ్బు కూడబెట్టొద్దు, నిజమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టండని హెచ్చరిస్తూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా.. నేను సేవర్స్ ఓడిపోయేవారు అని చెబుతూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా నేను బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి వాటిలో పెట్టుబడి పెట్టాలని సూచించాను. వాటి ధరలు ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసు. ఇప్పుడు ఎథెరియంలను సేవ్ చేయమని చెబుతున్నాను. ఈ రోజు నేను వెండి & ఎథెరియం ఉత్తమమైనవని నమ్ముతున్నాను. ఎందుకంటే వీటి విలువ పెరుగుతూనే ఉంటుంది. వీటిని ముఖ్యంగా పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. దీనివల్ల డిమాండ్ పెరుగుతుంది. దయచేసి వెండి, ఎథెరియం లాభాలు & నష్టాలను మాత్రమే కాకుండా.. ఉపయోగాన్ని కూడా అధ్యయనం చేయండి. మీ సొంత ఆర్థిక జ్ఞానంతో పెట్టుబడి పెట్టండి. ఎప్పటికప్పుడు మీ సొంత ఆర్థిక తెలివితేటలను పెంచుకుంటుంటే.. తప్పకుండా ధనవంతులు అవుతారు. జాగ్రత్తపడండి అంటూ కియోసాకి ట్వీట్ చేశారు.

**పెరుగుతున్న వెండి ధరలు**

బంగారం ధరలు మాదిరిగానే.. వెండి ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో కేజీ వెండి రూ. 190000 వద్దకు చేరింది. ఈ సందర్భంగా ''వెండి 50 డాలర్లు దాటేసింది, తరువాత 75 డాలర్లకు?.. సిల్వర్, ఎథిరియం హాట్, హాట్'' (ధరలు భారీగా ఉన్నాయని) అంటూ కియోసాకి ట్వీట్ చేశారు. దీన్నిబట్టి చూస్తే.. వెండి కూడా మరింత పెరుగుతుందని తెలుస్తోంది.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




# దిక్కుతోచని ఫ్రాన్స్

తీరి కూర్చుని సమస్యలు తెచ్చుకోవటంలో, ఉన్నవాటిని పెంచుకోవటంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌కు ఎవరూ సాటిరారు. స్వీయ సమర్థతపై అతిగా అంచనా వేసుకుని ఆయన తీసుకుంటున్న వరస నిర్ణయాలు ఫ్రాన్స్‌ను నిలువునా ముంచేశాయి. పీఠమెక్కి నిండా నెల రోజులు కాకుండానే ప్రధాని సెబాస్టిన్ లెకొర్న్యూ సోమవారం నిష్క్రమించటం వాటి పర్యవసానమే. లెకొర్న్యూ కేబినెట్ ఏర్పాటు ప్రయత్నంలో మెక్రాన్ తలదూర్చి, తన అనుకూలురకు పదవులు ఇప్పించేందుకు ప్రయత్నించారు. కూటమిలోని ఇతర పక్షాలకు దీంతో ఆగ్రహం కలిగి బడ్జెట్‌కు మద్దతునీయబోమనీ, అవిశ్వాస తీర్మానం తెస్తామనీ చెప్పటంతో లెకొర్న్యూ రాజీనామా తప్పలేదు. మరో రెండు నెలల్లో బడ్జెట్ ఆమోదించకపోతే దేశం దివాలా స్థితిలో పడుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుండగా, తదుపరి ఏం చేయాలన్నది మెక్రాన్‌కు సైతం బోధపడటం లేదు. కరోనా మహమ్మారి కాటేయకముందు యూరప్‌లో జర్మనీ తర్వాత రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ఫ్రాన్సే. ఆ తర్వాత పట్టీలు కొట్టడం ప్రారంభమైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం దాన్ని మరింత దెబ్బతీసింది. జర్మనీ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తూ ఏదోమేరకు సఫలీకృతమవుతుంటే, ఫ్రాన్స్ మాత్రం గుడ్లు తేలేస్తోంది. అక్కడ పాలన అసాధ్యమైన స్థితికి చేరుకుంది.

సామాజిక అశాంతి పెరగటం, నిజ వేతనాలు పడిపోయి ఉద్యోగ వర్గాల ఆగ్రహావేశాలూ, ఉపాధి కొరవడి యువత నిరాశ, ఆకాశాన్నంటుతున్న ధరలూ, అంతంతమాత్రంగా ఉన్న మార్కెట్లూ ఫ్రాన్స్‌ను కుంగదీస్తుండగా పులి మీద పుట్రలా ఈ రాజకీయ సంక్షోభం ముంచుకొచ్చింది. ఫ్రాన్స్ చరిత్రలో ఇలాంటి పరిస్థితి రాలేదని కాదు. 1946-58 మధ్య ఆ దేశం 22 ప్రభుత్వాలను చూసింది. ఎవరికీ మెజారిటీ రాని దశలో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వాలు పేకమేడల్లా కూలిపోవటమే అందుకు కారణం. పర్యవసానంగా అప్పటి అధ్యక్షుడు చార్లెస్ డీగాల్ భవిష్యత్తులో ఇంకెప్పుడూ సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడకుండా నిరోధించేందుకు రాజ్యాంగాన్ని సవరించారు. అటుతర్వాత కూటమికి నాయకత్వం వహించే ప్రధాన పార్టీ మాటే చెల్లుబాటు కావటం రివాజైంది. ఇప్పుడు ఆయన్ను అనుకరించబోయి మెక్రాన్ బోర్లాపడుతున్నారు. ఫ్రాన్స్ కష్టాలకు కేవలం మెక్రాన్ ఒక్కరే కారణం కాదు. కానీ వాటిని మరిన్ని రెట్లు పెంచటంలో ఆయన పాత్ర కాదనలేనిది. 577 మంది సభ్యులుండే దిగువ సభ అసెంబ్లీ నేషనల్‌లో పాలక పక్షంగా అవతరించాలంటే కనీసం 289 మంది మద్దతు అవసరం. నిరుడు జూలైలో జరిగిన ఎన్నికల్లో వామపక్షాల సారథ్యంలోని న్యూ పాపులర్ ఫ్రంట్ 182 స్థానాలతో అగ్రభాగంలో ఉంది. మెక్రాన్ నాయకత్వంలోని మధ్యేవాద కూటమి ఎన్‌సెంబుల్‌కు 168 లభించాయి.

వలసలను వ్యతిరేకించే తీవ్ర మితవాద పక్షం నేషనల్ ర్యాలీ(ఆర్‌ఎన్) 143తో సరిపెట్టుకుంది. తొలి దశలో అందరికన్నా అత్యధిక శాతం ఓట్లు రాబట్టిన ఆర్‌ఎన్‌ను అధికారంలోకి రానీయకుండా రెండో దశలో వామపక్ష, మధ్యేవాద పార్టీలు అనుసరించిన సర్దుబాటు వ్యూహం ఫలించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటులో మెక్రాన్ దీన్ని విస్మరించారు. తన విధానాలను వ్యతిరేకించే వామపక్షాలకు అధికారం అప్పగించరాదన్న కృతనిశ్చయంతో మధ్యేవాద పక్షాలతో ప్రయోగాలు మొదలుపెట్టారు. పర్యవసానంగా ఏడాదిలో ముగ్గురు ప్రధానులు వచ్చారు. పార్లమెంటు రద్దు చేయొద్దని అందరూ ఇచ్చిన సలహాను నిరుడు మెక్రాన్ బేఖాతరు చేశారు. ఎన్నికల తర్వాత మధ్యేవాద పక్షాలు పుంజుకుంటాయనీ, అప్పుడు తాననుకున్న రీతిలో పెన్షన్ల కోత, సంపన్నులకు రాయితీలు, ప్రభుత్వ వ్యయం అదుపు వగైరాలు అమలు చేయొచ్చనీ ఆయన భావించారు. కానీ అదంతా అడియాస అయింది. ఇప్పుడు నిజంగానే పార్లమెంటు రద్దు చేయక తప్పని స్థితి ఏర్పడింది. కానీ అలా చేస్తే ఆర్‌ఎన్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరిచే స్థాయికి పుంజుకోవచ్చనీ, దాని ప్రభావం 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికలపై పడుతుందనీ మెక్రాన్ ఆందోళన. తక్షణ కర్తవ్యమైన బడ్జెట్ ఆమోదానికి తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఆయనకు స్పష్టత కొరవడింది. ఏతావతా ఫ్రాన్స్ కింకర్తవ్య విచికిత్సలో పడింది.

# గాజాలో శాంతివీచిక!



రెండేళ్ల నుంచి అవిచ్ఛిన్నంగా క్షిపణులు, బాంబుల వర్షంతో కంటిమీద కునుకు లేకుండా గడిపిన గాజా ఇకపై గుండెల నిండా ఊపిరి పీల్చుకోనుంది. హమాస్- ఇజ్రాయెల్ యుద్ధం ఆగిపోయిందనీ, ఇరు పక్షాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయనీ, శాంతి ప్రణాళికలో ఇది తొలి దశ అనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గమనిస్తే పూర్తిస్థాయి శాంతి స్థాపనకు మరికొంత సమయం పట్టొచ్చని స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత హడావిడిగా సంధి కుదిరినట్టు ప్రకటించటం వెనక శుక్రవారం ప్రకటించబోయే నోబెల్ శాంతి బహుమతికి అర్హత సాధించటం కోసమేనని అందరికీ తెలుసు. ట్రంప్ అందుకు అర్హుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫార్సు చేస్తున్నారు. తమ భూభాగంలోకి చొరబడి 2023 అక్టోబర్ 7న 1,100 మంది పౌరులను హతమార్చి, 251 మందిని అపహరించుకుపోయిన హమాస్ దుందుడుకు చర్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ 24 నెలల పాటు గాజాపై నిప్పుల వాన కురిపించింది. ఏ క్షిపణి ఎక్కడ పడుతుందో, ఏ బాంబు ఎవరి ప్రాణం తీస్తుందో తెలియక గాజా వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. జనావాస ప్రాంతాలన్న ఇంగిత జ్ఞానం లేకుండా క్షిపణులు ప్రయోగించటం, ఆకాశాన్నంటే అపార్ట్‌మెంట్లు క్షణంలో కూలి శిథిలాల గుట్టగా మారటం ప్రపంచ ప్రజలంతా చూశారు. కనీసం ఇద్దరో ముగ్గురో మరణించని కుటుంబం లేదు. కొన్ని కుటుంబాలైతే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. మధ్యలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాలు... ఇజ్రాయెల్ ఉల్లంఘనల వల్ల పెద్దగా ఉపశమనం ఇచ్చింది లేదు. దీన్ని యుద్ధం అనడం ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని కప్పిపుచ్చే యత్నమే అవుతుంది. బలాబలాల్లో ఎంత వ్యత్యాసం ఉన్నా రెండు దేశాల మధ్య పరస్పరం కొనసాగే ఘర్షణల్ని యుద్ధం అంటారు. ఇక్కడ జరిగిందంతా వేరు. ఇజ్రాయెల్ లోపాయకారీ మద్దతుతో ఎన్నికల ద్వారా అధికారం చేజిక్కించుకుని గాజా ప్రజలపై పెత్తనం సాగిస్తూ, పాలస్తీనా అథారిటీని బేఖాతరు చేస్తూ వచ్చిన హమాస్ ఉన్నట్టుండి ఉగ్రవాద దాడికి పూనుకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో అధికారిక లెక్కల ప్రకారమే 67,183 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 1,69,841 మంది గాయాల పాలయ్యారు. వైద్య సిబ్బంది, పాత్రికేయులన్న విచక్షణ లేకపోగా, చాలా సందర్భాల్లో వారిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యాలు హతమార్చటం ఆధునిక చరిత్రలో కనీవినీ ఎరుగనిది. దాడులు ఆగుతాయంటున్నారు గనుక శిథిలాల తొలగింపు మొదలవుతుంది. అప్పుడు గానీ మృతుల అసలు సంఖ్య ఎంతో తెలియకపోవచ్చు. ఇప్పటికీ ఆచూకీ తెలియనివారు వేలల్లో ఉన్నారు. ఇజ్రాయెల్ ఘాతుకాల వెనక జాత్యహంకారం స్పష్టంగా కనబడుతుండగా, ఆ దుండగాన్ని ధర్మబద్ధంగా వ్యతిరేకించినవారిని యూదులపై వివక్ష ప్రదర్శిస్తున్నవారిగా జమకట్టి వేధించటం, విశ్వవిద్యాలయాల్లోకి పోలీసులు చొరబడి అరెస్టులు చేయటం ట్రంప్ నైజానికి అద్దం పడుతుంది. గాజాలో హమాస్ ఒక్కటే లేదు. పాలస్తీనా విమోచన కోసం పోరాడే సంస్థలు డజను వరకూ ఉన్నాయి.

ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి పోలేదు. గాజాలోనే ఒక హద్దు నిర్ణయించుకుని ఆగింది. ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఎంతవరకూ గౌరవిస్తుందో తెలియదనీ, ఒప్పందంలోని చాలా క్లాజులు అస్పష్టతతో ఉన్నా కేవలం ట్రంప్ హామీని నమ్మి సమ్మతించామనీ ఆ సంస్థల ప్రతి నిధులు చెబుతున్న తీరు గమనార్హం. ట్రంప్‌కు నోబెల్ వస్తే తప్ప ఈ ఒప్పందం సజావుగా ముందుకు పోదు. రెండో దశ చర్చల్లోనే అసలు అంశాలు ప్రస్తావనకొస్తాయి. అప్పుడు మరణమో, శరణమో పాలస్తీనా సంస్థలు తేల్చుకోక తప్పదు. ట్రంప్‌కు పురస్కారం లభిస్తే గాజా వాసులకు ఉన్నంతలో గౌరవప్రదమైన పరిష్కారం దొరకొచ్చు. రాకపోతే పరిణామాలు వేరుగా ఉండే అవకాశం ఉంది. అయితే నరమేధాన్ని కొనసాగించటం ఇక సాధ్యపడకపోవచ్చు. ఎందుకంటే హమాస్ చెరలోని బందీలంతా విడుదలయ్యారు. అటు ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా పౌరులు దాదాపు 2,000 మంది విడుదలవుతున్నారు. గాజా విషయంలో ఐక్యరాజ్య సమితిలో అమెరికా, ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయిన కొన్ని రోజులకే ఆ రెండు దేశాలూ తమకేం పట్టనట్టు ఈ శాంతి ఒప్పందం సాధించటం ఒక వైచిత్రి.

# కుదిరిన ఎన్డీయే భాగస్వామ్య పార్టీల సీట్ల సర్దుబాటు



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో సీట్ల సర్దుబాటు వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. 243 అసెంబ్లీ సీట్లకు గాను 101 బీజేపీకి, 101 జేడీయూకి సర్దుబాటు చేసుకునేందుకు ఇరు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. బీహార్ సీట్ల ఒప్పందం కుదిరిన విషయాన్ని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా సీట్ల సర్దుబాటు జరిగిన విషయాన్ని స్పష్టం చేశారు. సీఎం నితీష్ కుమార్ జేడీయూ పార్టీకి 101 సీట్లు, తమకు(బీజేపీ) 101 సీట్ల సర్దుబాటు జరిగిందన్నారు. చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీకి 29 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగతా రెండు పార్టీలకు తలో ఆరు సీట్ల చొప్పున ఒప్పందం కుదిరిందనే విషయాన్ని స్పష్టం చేశారు.

జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ): 101 సీట్లు
భారతీయ జనతా పార్టీ (బీజేపీ): 101 సీట్లు
లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్): 29 సీట్లు
హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం): 6 సీట్లు
రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం): 6 సీట్లు

కాగా, బీహార్‌లోని 243 అసెంబ్లీ సీట్లకు నవంబర్ ఆరు, నవంబర్ 11 తేదీలలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయని, నవంబర్ 14న లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.

### అమ్మ పంపిన ఆ ఒక్క ఫోటోతో

# హీరోయిన్ అయిపోయా

### : మాళవికా మనోజ్

**అమ్మ పంపిన ఒక్క ఫొటోతోనే స్కూల్ గర్ల్ నుంచి సడెన్‌గా సిల్వర్‌స్క్రీన్‌పై హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత సోషల్ మీడియాలో జోష్ పెంచి, అభిమానుల గుండెల్లో క్వీన్ గా సింహాసనం దక్కించుకుంది. ఆమె మలయాళీ క్యూటీ మాళవికా మనోజ్. ఆమె చెప్పిన విశేషాలు...**



నా మొదటి సినిమా 'ప్రకాశన్ పరక్కట్టే' నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. పదో తరగతి చదువుతున్నప్పుడు అమ్మ నా ఫోటో పంపింది. నేను సెలెక్ట్ అయ్యే వరకు ఆ విషయం నాకు తెలియలేదు. సినిమాలు అసలు నా ప్లాన్స్‌లోనే లేవు. ప్యూర్ యాక్సిడెంట్! చిన్నప్పుడు ఫొటోలు తీయించుకోవటం అంటే చాలా ఇష్టం. మోడల్ అవుదామనే ఆలోచన లేదు కాని, నా ఫొటోలు చూస్తే నాకే నచ్చేది. నేను సిగ్గరిని కూడా. స్కూల్ డ్రామాల్లో ఒక్కసారి కూడా స్టేజ్ మీదకెళ్లలేదు. ప్రకాశన్ పరక్కట్టే టీమ్‌ను కలిసిన తర్వాతే నాలో స్పార్క్ వచ్చింది. సినిమా పూర్తయ్యాక ఫీల్ బాగుంది. అప్పటినుంచే ఈ జర్నీ కంటిన్యూ చేయాలని డిసైడ్ అయ్యాను. 'జో' నా కెరీర్‌లో మైలురాయి. థియేటర్స్ కంటే ఓటీటీలో, రీల్స్‌లో చూసి చాలామంది నన్ను ఇష్టపడ్డారు. ఇప్పటికీ చాలామంది, నేను మలయాళీ కాదని, తమిళ అమ్మాయిగానే గుర్తిస్తుంటారు. ఇది ఫన్నీ అయినా, నాకు గర్వకారణం. తెలుగు తెరపై అడుగుపెట్టడం సవాలు. భాషా అడ్డంకి పెద్దది. కాని, 'ఓ భామ అయ్యో రామా!' టీమ్, నన్ను ప్రేమతో ముందుకు నెట్టి, ఎంతో ప్రోత్సహించింది. ప్రతి ఒక్కరిలాగే, 'మా నాన్నే నా మొదటి హీరో'. ఆ తర్వాత మహేష్ బాబు, అల్లు అర్జున్ నా ఫేవరెట్ హీరోస్. అమ్మ డ్యాన్సర్ కాబట్టి, చిన్నప్పటి నుంచే నాట్యంలోనూ శిక్షణ తీసుకున్నాను. సోషల్ మీడియా, నా కెరీర్‌కు కొత్త రెక్కలు ఇచ్చింది. ఒక చిన్న రీల్ కూడా సినిమాకు క్రేజ్ తెస్తుంది. అందుకే, అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ప్రస్తుతం మూడు భాషల్లో సినిమాల్లో బిజీగా ఉన్నాను. కొత్త కథలు, కొత్త ప్రతిభలతో ఎదగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాను.

# వేణు యెల్దండి ఎల్లమ్మ ప్రాజెక్ట్ నుండి నితిన్ ఔట్..



డైరెక్టర్‌గా వేణు యెల్దండికి భారీ పేరు తీసుకొచ్చిన చిత్రం బలగం. ఆ సూపర్ హిట్ మూవీ తర్వాత ఆయన తెరకెక్కించబోయే కొత్త సినిమా 'ఎల్లమ్మ' పై గత కొంత కాలంగా టాలీవుడ్‌లో భారీ క్రేజ్ నెలకొంది. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ అధికారికంగా సెట్స్‌పైకి వెళ్లకపోవడం, హీరోయిన్, హీరో ఎంపికపై ఊహాగానాలు చక్కర్లు కొట్టడం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించనున్నారు. మొదట్లో 'ఎల్లమ్మ' సినిమాలో యంగ్ హీరో నితిన్ హీరోగా నటించనున్నారని ప్రచారం జరిగింది. దిల్ రాజు స్వయంగా ఒక కార్యక్రమంలో ఇది వెల్లడించారు. అంతేకాదు, నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమా రిలీజ్ అయిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ మొదలవుతుందని ప్రకటించారు. అయితే ఇటీవల నితిన్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. దీంతో 'ఎల్లమ్మ' లో హీరోగా మరొకరిని తీసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని టాక్.

నితిన్ స్థానంలో మొదటగా శర్వానంద్ పేరు వినిపించింది. కథ వినిపించగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కూడా ప్రచారం జరిగింది. కానీ తాజాగా సోషల్ మీడియాలో కొత్త పేరు హల్‌చల్ చేస్తోంది. అది ఎవరో కాదు ఇటీవల 'కిష్కింధపురి' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇప్పటికే నిర్మాతలు బెల్లంకొండతో చర్చలు జరుపుతున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ బెల్లంకొండ కాంపౌండ్ లోకి వెళ్లిందన్న వార్తలు వైరల్‌గా మారాయి. మేకర్స్ త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్టు కూడా సమాచారం.

వేణు యెల్దండికి దిల్ రాజు బలమైన సపోర్ట్ అందిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్‌ను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కించనున్నారని సమాచారం. అన్నీ అనుకున్నట్లే జరిగితే, వచ్చే కొన్ని వారాల్లోనే ఎల్లమ్మ మూవీకి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, 'టైసన్ నాయుడు' అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే 'కిష్కింధపురి' హిట్ తర్వాత ఆయనకి మళ్లీ క్రేజ్ పెరిగింది. ఇప్పుడు 'ఎల్లమ్మ' లాంటి ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాలో ఆయన భాగం కావడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. మొత్తానికి 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ ఎవరితో సెట్స్‌పైకి వెళ్తుందనేది అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడక తప్పదు




### శ్రీకాంత్ అడ్డాల కథ

# నాకు బాగా నచ్చింది

### : కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం నటిస్తోన్న చిత్రం కేర్యాంప్ (K Ramp). యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం అక్టోబర్ 18న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో కిరణ్ అబ్బవరం టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. అయితే టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాలతో సినిమా చేస్తున్నట్టు ప్రకటించి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేశాడు కిరణ్ అబ్బవరం. శ్రీకాంత్ అడ్డాల మూవీ గురించి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ లైన్‌లో ఉంది. నాకు కొత్త బంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలంటే చాలా ఇష్టం. శ్రీకాంత్ అడ్డాల సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా లాంటి జోనర్ కథతో నా దగ్గరకు వచ్చారు. నాకు చాలా బాగా నచ్చింది. మీ నుంచి అందరూ ఆశించేవి ఇలాంటి సినిమాలే అని శ్రీకాంత్ అడ్డాలతో చెప్పానన్నాడు. ఇక ఈ సినిమా పక్కా విలేజ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని కిరణ్ అబ్బవరం చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్టర్ రానా దగ్గుబాటి ఈ చిత్రానికి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనున్నాడట. ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుందట. కిరణ్ అబ్బవరం మరోవైపు ఓ వెబ్ సిరీస్‌ను కూడా చేయబోతున్నట్టు చెప్పాడు. ఈ ప్రాజెక్ట్ పొలిటికల్ డ్రామా నేపథ్యంలో ఉంటుందని కూడా క్లారిటీ ఇచ్చేశాడు.



# అల్లు అర్జున్ @ రూ.175 కోట్లు

ఇండియన్ బాక్సాఫీస్‌ను కుదిపేసిన పుష్ప 2 ఓపెనింగ్స్ నుంచే రికార్డుల వర్షం కురిపించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజే రూ.290 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. పుష్ప 2 మొత్తం వసూళ్లు రూ.1800 కోట్లు దాటి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఘన విజయంతో అల్లు అర్జున్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. "పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనల్!" అన్న డైలాగ్ నిజంగా అల్లు అర్జున్ కెరీర్‌కు కూడా సరిపోతుంది. ఇప్పుడిప్పుడే గ్లోబల్ ఫాలోయింగ్ కూడా సంపాదించుకుంటున్న ఐకాన్ స్టార్‌కి మేకర్స్ నుంచి భారీ డిమాండ్ ఉంది. ఆయనతో సినిమాలు చేసేందుకు పోటీపడుతున్నారు. అయితే ఇప్పటికే పుష్ప 2 విజయంతో టాప్ లెవల్‌కి ఎక్కిన బన్నీ, తాజాగా రికార్డ్ రెమ్యునరేషన్‌తో వార్తల్లోకి ఎంటర్ అయ్యాడు. బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం, అల్లు అర్జున్ తమిళ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమాకి అక్షరాలా రూ.175 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడు. ఇది ఇప్పటివరకు ఇండియన్ హీరోకి లభించిన అత్యధిక పారితోషికం. ఈ రికార్డ్ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరుపైన ఉండగా, ఆయనకు కొన్ని సినిమాలకు రూ.150 కోట్లు రెమ్యునరేషన్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆ మార్క్‌ను బ్రేక్ చేసి, అల్లు అర్జున్ టాప్ స్పాట్‌ను ఆక్రమించాడు. ఈ వార్త తెలిసిన బన్నీ అభిమానులు ఉత్సాహంలో మునిగి తేలుతున్నారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి వెళ్తాడు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అట్లీ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సౌత్ హీరో, తానెంత టాలెంటెడ్ అనే విషయాన్ని పుష్ప 2తో దేశవ్యాప్తంగా నిరూపించుకున్నాడు. ఇప్పుడు దేశంలోని అత్యధిక రెమ్యునరేషన్ పొందే హీరోగా నిలిచిన బన్నీ పేరు ఇండియన్ సినిమా పటములో పెద్ద పెద్ద అక్షరాలతో చెక్కబడిందనే చెప్పాలి. "తగ్గేదేలే" అన్నది ఇప్పుడిక మాట కాదు.. మార్కెట్ స్టేట్‌మెంట్ అని నెటిజన్లు తెగ కామెంట్లు పెడుతున్నారు.

# కొత్తింట్లో సమంత పూజలు..



హీరోయిన్ సమంత (Samantha Ruth Prabhu) ఈ మధ్యే కొత్త ప్రయాణం మొదలుపెట్టింది. ఆల్‌రెడీ సినిమాలు చేస్తోంది, నిర్మిస్తోంది. ఓ పక్క ఆరోగ్యం గురించి అవేర్‌నెస్ కల్పిస్తోంది, మరోవైపు ఫ్యాషన్, పర్ఫ్యూమ్ బిజినెస్ చేస్తోంది. అలాగే ఏకం అనే లెర్నింగ్ సెంటర్‌ని నడిపిస్తోంది. ఆ మధ్య పికిల్‌బాల్ టీమ్ కూడా కొనుగోలు చేసి వార్తల్లోకెక్కింది. ఇంకా కొత్త జర్నీ ఏంటనుకుంటున్నారా? మరేం లేదు.. తనకంటూ ఓ ఇల్లు కొనుగోలు చేసింది. అందులోనే తన ప్రయాణం ఉండబోతుందని ఇటీవలే సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇటీవలే గృహప్రవేశం కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. అందులో సమంత ఎరుపు రంగు డ్రెస్ సాంప్రదాయంగా ముస్తాబైంది. ముఖానికి కుంకుమ పెట్టుకుని పూజలో పాల్గొంది. పూజగది ఫోటోను షేర్ చేసింది. అలాగే తన జిమ్ వర్కవుట్స్ వీడియోను కూడా జత చేసింది. టాలీవుడ్‌లో అనేక సినిమాలు చేసిన సమంత.. 'ట్రలాలా' బేనర్‌తో నిర్మాతగా మారింది. తన సొంత బ్యానర్‌పై తొలిసారి 'శుభం' చిత్రాన్ని నిర్మించింది. ఇదే బేనర్‌లో తాను కథానాయికగా 'మా ఇంటి బంగారం' సినిమా చేస్తోంది. అలాగే రక్త బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్ అనే హిందీ వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేస్తోంది.

# కలైమామణి అవార్డ్ అందుకున్న సాయిపల్లవి

Aసినిమా, నాటకం, బుల్లితెర, సంగీతం వంటి కళారంగాల్లో విశిష్ట సేవలు అందించిన కళాకారులకు మూడేళ్లకుగాను కలైమామణి అవార్డు)లను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రదానం చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఈ అవార్డులు ప్రకటించ లేదు. ఎట్టకేలకు 2021, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించి కలైమామణి అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసిన గత నెల ప్రకటించారు. అలాగే, తమిళ మహాకవి భారతియార్, గాయని ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, బాలసరస్వతిల పేరిట అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేశారు. ఈ క్రమంలోనే 2021కిగాను నటనా విభాగంలో ప్రముఖ సినీనటి సాయిపల్లవి ఎంపిక అయ్యారు. సీఎం స్టాలిన్ చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. మూడేళ్లకు గాను మొత్తం 90 మందికి పురస్కారాలు అందజేశారు. సంగీత దర్శకులు అనిరుధ్ రవిచందర్‌తో పాటు సినీ నటులు, దర్శకుడు ఎస్‌జే సూర్య, విక్రమ్ ప్రభు వంటి ప్రముఖులు కూడా అవార్డులు అందుకున్నారు.



# నవంబరులో సంతాన ప్రాప్తిరస్తు



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా, 'వెన్నెల' కిశోర్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్ రెడ్డి దర్శకత్వంలో 'మధుర' శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాను నవంబరు 14న రిలీజ్ చేయనున్నట్లుగా శనివారం మేకర్స్ ప్రకటించారు. "నేటి సమాజంలో యూత్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ సమస్య నేపథ్యంలో వినోదాత్మకంగా రూపొందిన సినిమా ఇది. ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: సునీల్ కశ్యప్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com